# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం27 నవంబర్ 2024

Digital Edition







# పవన్ ఇక ఢిల్లీ వెళ్లాల్సిందేనా ?



ప్రజా గొంతుక డెస్క్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి ఇక మీదట ఢిల్లీ టూర్లు తప్పేట్లు లేవు. ఎందుకంటే ఆయన పొలిటికల్ పవర్ అలాంటిది మరి. పవన్ తెలుగు గేటు దాటి మహారాష్ట్రలో చేసిన తొలి ఎన్నికల ప్రచారంలోనే సంచలనం రేకెత్తించారు.ఆయన ప్రచారం చేసిన షోలాపూర్, పూణే, లాతూర్, బల్లార్ పూర్, కసబపేట్, దేగులూర్, భోకర్ లాంటి చోట్ల బీజేపీ అత్యధిక మెజారిటీని సొంతం చేసుకుంది.దాంతో పవన్ మేనియా ఏంటో కమలనాధులకు కళ్ల ముందు కనిపించింది. బీజేపీలో స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారు, ఎన్డీయే మిత్రులలో మాత్రం పెద్దగా కనిపించడం లేదు. ఇక చూస్తే ఎన్డీయే కూటమిలో అతి కొద్ది మందికే జనాకర్షణ అమితంగా ఉంది. ఇపుడు ఆ లిస్ట్ లో పవన్ చేరిపోయారు.దాంతో పవన్ కి ఢిల్లీతో పెద్ద పని పడింది. పవన్ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంతో సూపర్ సకెస్ అయ్యారు. దాంతో పవన్ స్టామినా ఏంటో తెలిసి వచ్చిన బీజేపీ ఇక ఆయనను ఎట్టి పరిస్థితుల్లోనూ అలా వదిలేయరాదు అని ఫుల్ గా డిసైడ్ అయింది అని అంటున్నారు.ఇక పవన్ ఢిల్లీ బీజేపీ పెద్దల పిలుపు మేరకు లేటెస్ట్ గా మరోసారి ఢిల్లీ వెళ్తున్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి కూడా ఆయన ప్రత్యేక ఆకర్షణ కానున్నారు. అంతే కాదు ఆయన ఢిల్లీలోని బీజేపీ పెద్దలతో కూడా భేటీ అవుతారు అని అంటున్నారు.ఇక బీజేపీ పవన్ కళ్యాణ్ కి కొత్తగా మరి కొన్ని టాస్కులు అప్పగిస్తుందని అంటున్నారు. బీజేపీకి తమిళనాడు కొరుకుడు పడని స్టేట్ గా ఉంది. ఆ స్టేట్ లో కమలాన్ని లేపీ బాధ్యతను పవన్ కి అప్పగిస్తారు అని అంటున్నారు. ఇటీవల సనాతన ధర్మం విషయంలో తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టేట్మెంట్ నే కౌంటర్ చేస్తూ హాట్ కామెంట్స్ చేశారు.



# మహిళలను లక్షాధికారులు చేసేందుకు ప్లాన్..

ప్రజా గొంతుక డెస్క్ ప్రజలకు ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభలోకు హాజరైన మాట్లాడారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నామన్నారు. మహిళలను లక్షధికారులను చేసేందుకు 19 రకాల వ్యాపారాలను గుర్తించినట్లు తెలిపారు. మహిళలు తయారు చేసిన వస్తువులను హైదరాబాద్ శిల్పారామంలో అమ్ముకునే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలో 53 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వ లేక ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని విమర్శించారు. అంతర్జాతీయ ప్రమాణాలుతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తెచ్చామని.. భూపాలపల్లి ములుగు రెండు కల్ల లాగ అభివృద్ధి చేస్తామన్నారు.భూపాలపల్లి నియోజక వర్గానికి కావాల్సిన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# రోజు రోజుకు పెరుగుతున్న చలి తీవ్రత



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 15 డిగ్రీలలోపు కనిష్ఠ రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి ఎకువగా ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఇక ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి.సోమవారం రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రికార్డయిన విషయం తెలిసిందే. సిర్పూర్(యూ)లో రికార్డు స్థాయిలో 8.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 8.8, ఆదిలాబాద్ జిల్లా బేలలో 9.9 డిగ్రీలు నమోదైంది. జోగులాంబ గద్వాలలో 15.1, సూర్యాపేటలో 15.6, వనపర్తిలో 15.9 డిగ్రీలుగా నమోదైంది. తూర్పు, ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తుండటమే చలి తీవ్రత పెరగటానికి కారణమని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడ్రోజులు చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగిలిన 27 జిల్లాల్లో 15 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్‌లో ఉష్ణోగ్రతలు తకువ స్థాయికి పడిపోతుంటాయి. ఈ ఏడాది కొన్ని జిల్లాల్లో నవంబర్‌లోనే చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. పదేళ్లతో పోల్చితే ఈ నెల 23న రాత్రి నాలుగు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.



# తెలంగాణలో కులగణన చరిత్రాత్మక అడుగు.

ప్రజా గొంతుక డెస్క్ రాజ్యాంగం అనేది కేవలం ఒక పుస్తకం కాదు. అది వేల సంవత్సరాల భారతదేశ ఆలోచనల సమాహారమని చెప్పుకొచ్చారు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.ఇదే సమయంలో తెలంగాణలో కులగణన చరిత్రాత్మక అడుగు అని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ వజ్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఢిల్లీలో కాంగ్రెస్ సంవిదాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ..'రాజ్యాంగం అనేది కేవలం ఒక పుస్తకం కాదు. అది వేల సంవత్సరాల భారతదేశ ఆలోచనల సమాహారం. సత్యం, అహింసలతో ముడిపడి ఉంది. రాజ్యాంగంలో సావర్కర్ జీ స్వరం ఉందా? అని ప్రశ్నించారు. ఇది ప్రజా ప్రక్రియ. భవిష్యత్‌లో కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తాంసామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ మహా యుద్ధం ప్రకటించారు.




# వరంగల్ విమానాశ్రయాన్ని పూర్తి చేస్తాం

ప్రజా గొంతుక డెస్క్ ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు ఛత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అంతకుముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు.

# అదే జరిగితే సర్కార్ కూలడం ఖాయం.

ప్రజా గొంతుక డెస్క్ మరోసారి ఈవీఎంల ట్యాంపరింగ్ వ్యవహారం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. ఓ వైపు బ్యాలెట్ విధానం పునఃప్రవేశపెట్టాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు తిరస్కరించగా మరోవైపు ఇదే బ్యాలెట్ విధానంపై ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే హాట్ కామెంట్స్ చేశారు.ఎన్నికల నిర్వహణకు ఈవీఎం లు వద్దని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వానికి మెజార్టీ లేదని అది మైనార్టీ ప్రభుత్వం అన్నారు. చంద్రబాబు , నితిష్ కుమార్ మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నదని వారు మద్దతు ఉపసంహరించుకుంటే మోడీ ప్రభుత్వం పడిపోతుందన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ

## భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



సామాజిక న్యాయం, స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వం వంటి విలువలను పెద్దపీట ప్రపంచంలోని అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తలను స్మరిస్తూ...41వ డివిజన్ ఇండిపెండెంట్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, వరంగల్ తూర్పు ఇండిపెండెంట్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కొత్తగట్టు రవి(స్టాలిన్)తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పనుల జాతర లో భాగంగా కమ్యూనిటీ సోప్ పిట్ ప్రారంభం.

ప్రజాగొంతుక న్యూస్ పాపన్నపేట:



పాపన్నపేట గ్రామపంచాయతీ పరిధిలో,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా పనుల జాతర కార్యక్రమం ద్వారా పాపన్నపేటలోని శివాలయం టెంపుల్లోకమ్యూనిటీ సోక్ పిట్,నిర్మాణం చేసి ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమంలో, స్థానిక పంచాయతీ కార్యదర్శి తో పాటు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, పాపన్నపేట మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, గ్రామ నాయకులైన బి. కొండ రాములు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగినది.

# ముందుగా ఎయిర్‌పోర్ట్ ఏ జిల్లాకు అందుబాటులోకి వస్తుంది

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణలో కొత్తగా 4 ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు సీఎం రేవంత్ ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే.పొరుగు రాష్ట్రాల్లో బస్ డిపోల మాదిరిగా ప్రతి 150 కి.మీలకు ఓ ఎయిర్‌పోర్టు ఉంటే.. తెలంగాణలో మాత్రం ఒక్కటే ఎయిర్ పోర్టు ఉందని వరంగల్ ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ వెల్లడించారు. ప్రస్తుతం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రమే ప్రయాణికులకు అందుబాటులో ఉండగా.వరంగల్, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లలో ఎయిర్ పోర్టులు నిర్మిస్తామని చెప్పారు.అయితే రాష్ట్రంలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై చాలా కాలంగా చర్చ జరుగుతోంది. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇందుకు అవసరమైన ప్రక్రియపై కసరత్తు చేసింది. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) బృందం తెలంగాణలో పర్యటించి టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీతో పాటు ఇతర అంశాలపై పరీక్షలు నిర్వహించింది. ఆ తర్వాత వివిధ కారణాలతో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి ముందడుగు పడలేదు. తాజాగా కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న చర్యలతో రానున్న రోజుల్లో రాష్ట్రంలో కొత్తగా 4 విమానాశ్రయాలు అందుబాటులోకి రానున్నాయి. కాగా.. ఇందులోనూ వరంగల్ ఎయిర్‌పోర్టు అన్నింటికన్నా ముందుగా అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది.హైదరాబాద్ తర్వాత తెలంగాణలో అతిపెద్ద నగరం వరంగల్. ఇక్కడి మామునూరులో నిజాం కాలంలోనే ఎయిర్ పోర్టు నిర్మించారు. మామునూరు ఎయిర్‌పోర్టు మూతపడి దాదాపు 32 ఏళ్లు దాటింది. దీనికి 696.14 ఎకరాల భూమి ఉండగా.. మరికొంత భూమి కావాలని ఏఏఐ.. తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. దీంతో ఎయిర్‌పోర్టు విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు ఇటీవల రేవంత్ సర్కార్ రూ.205 కోట్లను విడుదల చేసింది.వరంగల్ ఎయిర్‌పోర్ట్ ముందుగా అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు.

# మెదక్ జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న చలి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 26:

మెదక్ జిల్లాలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. చలి పెరుగుతుండడంతో ప్రజలు బయటికి వెళ్లాలంటే జంకుతున్నారు. ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో ఉదయం పనులకు వెళ్లేవారు గజగజ వణికి పోతున్నారు. చిన్నపిల్లలు, పెద్దలు అని తేడా లేకుండా చలి మంటలు వేసుకుంటూ వెచ్చదనం పొందుతున్నారు.చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున, ప్రజలు వెచ్చని దుస్తులు ధరించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీ కె ఆర్ నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ, మరియు 2వ డివిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గంగ్రాతి నాగరాజు అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు... అనంతరం అదే గ్రామానికి చెందిన అనారోగ్య వారికి పడ్డ గంగ్రాతి కార్తీక్ మరియు దామెర శ్రీను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవరకొండ అనిల్,ఎం.రవి యాదవ్,చార్లెస్ నందకిషోర్ సారంగపాణి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హనుమకొండ అంబేద్కర్ సెంటర్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయుని దేశానికి అందించిన సేవలను స్మరించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా సామాజిక న్యాయం విలువలకు పెద్దపీట ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తలను స్మరిస్తూ.. దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



పట్టణ కేంద్రంలో గల కోర్టు నందు 1949 నవంబర్ 26 తేదీన మన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భం గా సుప్రీమ్ కోర్టు ఆదేశాలలో భాగంగా మధిర కోర్టు లో న్యాయవాదులు కోర్టు సిబ్బంది తో న్యాయమూర్తి టి. కార్తీక్ రెడ్డి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని అదేవిధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బి పుల్లారావు వాసంశెట్టి కోటేశ్వరరావు సుంకు మోహనదాస్ తూములూరి కృష్ణారావు చింతల గోపాల్ దేవరపల్లి సుబ్రహ్మణ్యం కావూరి రమేష్ నంబూరి జనార్ధనరావు చావలి రామరాజు టి. వెంకటరావు కోట జ్ఞానెస్ జే.రమేష్ ఎం సతీష్ పి శ్రీనివాస్ మహిళా న్యాయవాదులు సునీత సంధ్య తదితరులతో పాటు ఏ పి పి జన్ను భద్రయ్య, కోర్టు సూపరింటెండెంట్ సత్యనారాయణ శరత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన అల్లరి మూకలు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్




గోవిందాపురం ఏ గ్రామం లో మన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి శిలా ఫలకం లాను ధ్వంసం చేసిన గ్రామానికి చెందిన కొంతమంది అల్లరి మూకలు గతం లో గ్రామం లో దాదాపు ఇరవై లక్షల రూపాయలు సిమెంట్ రోడ్లు విధి స్తంబాలు ఏర్పాటు లో మాజీ సర్పంచ్ బాగం శ్రీనివాసరావు మన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో అభివృద్ధి పనులు లకు గాను శిలా ఫలకాలను ఏర్పాటు చేశారు ఇప్పుడు బిటీ రోడ్డు నిర్మాణం లో బాగం గా శిలా ఫలకాలను జాగ్రత్త తీసి పక్కన పెడితే కొంత మంది అల్లరి మూకలు ఓక దానిని ధ్వంసం చేశారు ఇంకా మిగిలిన శిలా ఫలకాలను ఏర్పాటు చేస్తుండగా బాగం రమేష్ అనే వ్యక్తి కొంతమంది అల్లరి మూకలు లను తీసుకు వచ్చి కాంగ్రెస్ పార్టీ సంబంధించిన చేసిన శిలాఫలకాన్ని ఎలా పెడతారో అంటు తిడుతూ శిలాఫలకాన్ని ధ్వంసం చేసి మాజీ సర్పంచ్ బాగం శ్రీనివాసరావు మీద దాడికి పాల్పడ్డారు ఈ విషయం పై సర్పంచ్ బాగం శ్రీనివాసరావు బోనకల్ పోలీస్ స్టేషన్ కంప్లైంట్ చేయడం జరిగింది డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ మీద విషం కక్కుతున్న అటువంటి అల్లరి మూకలు మీద అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ బాగం శ్రీనివాసరావు కోరారు.

## సిసిరోడ్ల నిర్మాణాలకు శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే తెల్లం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి సమీపంలోని రాజుపేటకాలని నందు సుమారు రూ??.10 లక్షల అంచనా వ్యయంతో కూడిన నూతన సీసీ రోడ్ల నిర్మాణపనుల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై.స్థానిక నాయకుల సమన్వయంతో కొబ్బరికాయకొట్టి ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు.ప్రజాసేవకులు తెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలో.భద్రాచలం సంబధిత అధికారులు-కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజుపేటకాలని వాసులు-భద్రాచలం టౌన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకాలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 26:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం చివరి మంగళవారం పురస్కరించుకొని దట్టమైన అడవిలో వెలసిన శ్రీ సహకార ఆంజనేయ స్వామికి ఆలయ అర్చకులు పంచామృతాలతో, అభిషేకాలు,అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.చందన పూజ నిర్వహించి,ధూప దీప నైవేద్యాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు.

## 29న నిర్వహించనున్న దీక్ష దివాస్ కార్యక్రమం కోసం సమావేశమైన బిఆర్ఎస్ మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యేలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



మలిదశ ఉద్యమానికి మలుపు,తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిలూదిన రోజు... తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో తెలంగాణ జాతిపిత, ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారు ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా నవంబర్ 29, 2009 న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు..ఆ నాటి ఉద్యమ స్మృతులను గుర్తు చేసుకుంటూ.... ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమం కోసం వరంగల్ పట్టణంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి.ఈ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,జిల్లా ఇన్చార్జి%a%మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి,నన్నపనేని నరేందర్,జిల్లాలో పలు మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# లక్ష్మీనగరం నుండి గంగోలు వరకు బి.టి.రోడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



బి.టి రోడ్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే డా?? తెల్లం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్మగూడెం మండలంలోని ఆర్.అండ్.బి రోడ్ లక్ష్మీనగరం నుండి ఆర్.అండ్.బి రోడ్ గంగోలు వరకు వయా మండల పరిషత్ మీదుగా సుమారు రూ??.28 లక్షల అంచనా వ్యయంతో కూడిన బి.టి రోడ్ నిర్మాణ పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక అధికారులు మరియు నాయకుల సమన్వయంతో కొబ్బరికాయకొట్టి ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు ప్రజాసేవకులు తెల్లం వెంకటరావుఈ సందర్భంగా స్థానిక నాయకులు,కార్యకర్తలు గౌరవ ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించటం జరిగింది.ఈ కార్యక్రమంలోదుమ్మగూడెం పంచాయతీ రాజ్ అధికారులు,సంబధిత సిబ్బంది దుమ్మగూడెం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య పోలీస్ సిబ్బంది,మాజీ ప్రజాప్రతినిధులుమండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యునికి ప్రతిభా పురస్కారం



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన నలువాల రాము వృత్తి రీత్యా గ్రామీణ వైద్యుడిగా చేస్తూ తెలంగాణ ఉద్యమ కళాకారుడుగా ఉద్యమంలో పాల్గొని సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటూ ప్రేరణ వక్తగా కూడా రక్త దాతలను ప్రోత్సహిస్తూ ఆరోగ్య కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటున్నారు కాగా ఇటీవల ఆదివారం రవీంద్రభారతిలో అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ 149 వ జయంతి సందర్భంగా అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. మరియు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన నాలువల రాము గారికి అబ్దుల్ కలాం లెజెండరీ అవార్డు వచ్చిన సందర్భంగా రాము మాట్లాడుతూ భూపతిపూర్ గ్రామం నుండి అవార్డు కు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సినీ హీరో నరేన్ తేజ్ గారు, టీ.వీ. ఆర్టిస్ట్ జ్యోతి స్వరూప్ గారు యాంకర్ సింగర్ రజనీ గారు హీరోయిన్ ఫైజా జాన్ గారు మరియు సినీ ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు. ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించినందుకు అభిలాష ఫౌండర్ సరోజమ్మ గారికి ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజా చైతన్య కార్యక్రమం





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండల కేంద్రంలో రామాజిపేట అల్లిపూర్ ఇటిక్యాల గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా ప్రజలకు చైతన్య పరిచేందుకై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజా పాలన మరియు కుటుంబ సర్వే పైన ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగే విధంగా వారి ఆటపాటలతో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో గారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలు ప్రజలను చైతన్యపరచడంలో అగ్రగామిగా ఉన్నారని వీరు ఇలాంటి అవగాహన కార్యక్రమాలతోని ప్రజలకు ఉన్నటువంటి అనుమానాలను నివృత్తి చేసి చక్కటి కార్యక్రమాలను రూపొందిస్తున్నారని ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులను అభినందిస్తున్నానని వారన్నారు ఈ కార్యక్రమంలోఎంపీడీవో ఎంపీఓ పంచాయితీ సెక్రటరీ లు సాంస్కృతిక సారధి కళాకారులు రాగుల పరుశురాం ఎములవాడ మహిపాల్ పలిగిరి రాజేందర్ పంచరి ప్రవీణ్ భోగే అశోక్ కారం రాజ్ కుమార్ సురేష్ నాయక్ కోట రమ్య రాజేశ్వరి రామడుగు పోచయ్య పాల్గొన్నారు

# కిక్ బాక్సింగ్ లో సత్తా చాటిన కిష్టంపేట విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



జగిత్యాల పట్టణం విరూపాక్షీ గార్డెన్ లో జరిగిన జిల్లా కిక్ బాక్సింగ్ పోటీలలో రాయికల్ మండలం కిష్టంపేట కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. వివరాల్లోకి వెళ్తే రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి మంగళారపు జమున-శంకర్ కూతురు సహస్ర బంగారు పథకం, దానవేణి మల్లేష్ - లావణ్య ల కూతురు సమన్విత, కుమారుడు రిత్విక్ లకు రజత పతకం,ఆడెపు వినోద్-శిల్ప ల కూతురు ప్రజ్వల కు కాంస్య పతకం, ఆడెపు సురేష్ -కీర్తన ల కుమారుడు సుశీల్ కాంస్య పథకం సాధించారు. చిన్నతనంలోనే ఇలాంటి ప్రతిభ కనపరిచిన చిన్నారులను, జిల్లా ఎస్పీ, డీస్పీ, కలెక్టర్, ఎమ్మెల్యే,నాయకులు, గ్రామ ప్రజలు అభినందించారు.

# రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత.

రాజ్యాంగానుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి. జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్.
ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిధి):





మంగళవారం రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి శ్రీ.డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్,రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి శ్రీ.డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్, మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటామని ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవం (%చీ్‌ఱశీఅఌశ్రీ ౡఌష ఌఎ%)గా కూడా జరుపుకుంటారని, 1949 నవంబర్ 26న భారతదేశ... రాజ్యాంగాన్ని ఆమోదించారని. ఆ తర్వాత 1950 జనవరి 26 నుంచి భారతదేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని. అలాగే భారత రాజ్యాంగ ఉపోద్ఘాతాన్ని (%ఞతీఌఎఎశ్రీవ%) అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 127 వ జయంతిని పురస్కరించుకొని 2015 నవంబర్ 19న... కేంద్ర ప్రభుత్వం... నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందని రాజ్యాంగ కమిటీకి అంబేద్కర్ అధ్యక్షుడిగా వ్యవహరించి రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ.ఎస్ మహేందర్ ,ఏ.ఓ శ్రీమతి మణి ,సాయుధ దళ డిఎస్పీ శ్రీ. రంగ నాయక్, యెస్.బి సి.ఐ శ్రీ.సందీప్ రెడ్డి , డీసీఆర్బీ సి.ఐ శ్రీ.మధు సూదన్ గౌడ్ ,ఆర్. ఐ శ్రీ. శైలేందర్ , ఆర్.ఎస్.ఐ లు మహిపాల్ , భవానీ కుమార్, మరియు జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ.. కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ కార్యాలయంలో పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అద్యక్షతన సాధారణ సర్వ సభ సమావేశంను కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుందిగల్ మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ ఉన్నామన్నారు. దుందిగల్ మునిసిపల్ ప్రాంతాన్ని కౌన్సిల్ సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామని మరింత అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని, పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు కౌన్సిల్ సభ్యులతో పాటుగా ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. మున్సిపల్ అభివృద్ధిలో శక్తివంతన లేకుండా కృషి చేస్తామని ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు... అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్.వో. ప్రభాకర్ ను కౌన్సిల్ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, ఎమార్వో మతీన్, కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, కుంటి అరుణ నాగరాజు, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల క్రిష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, శివానురి నవనీత మల్లేష్, ఎల్లుగారి సత్యనారాయణ, భారత్ కుమార్, పీసరి బాలమని క్రిష్ణ రెడ్డి, మౌనిక విష్ణు వర్ధన్ రెడ్డి, మాదాస్ వెంకటేష్, కొర్ర శంకర్ నాయక్, జోస్ఫిన్ సుధాకర్ రెడ్డి, ఏ.ఈ.సురేందర్ నాయక్, మేనేజర్ సునంద, ఆర్.వో. ప్రభాకర్, మరియు మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, తదితర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 29న నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

కెసిఆర్ సమాజాన్ని ఐక్యం చేసిన స్పూర్తిని ప్రజల్లో మళ్ళీ రగిలిద్దాం
బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్








ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మంగళవారం జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో బాల్క సుమన్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహానాయకులు కేసీఆర్ . తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి యాది చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నవంబర్ 29న మంచిర్యాల జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించబడుననిస్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం నవంబర్ 29 వ తేదీన చేపట్టే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలతో విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించే విధంగా జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.ఈ సమావేశంలో దీక్ష దివస్ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న తుల ఉమ మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు , బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య , మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి మూడు నియోజకవర్గాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని వ్యతిరేకించేవారు దేశద్రోహులే!

బీసీ ఐక్యవేదిక అధ్వర్యంలో మంచిర్యాలలో రాజ్యాంగ దినోత్సవ సంబరాలు. ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మంగళవారం



ఈ దేశంలో మెజార్టీ వర్గమైన బీసీ బిడ్డలు, బడుగు వర్గాల హక్కులు నిలబడాలంటే రాజ్యాంగమే ఏకైక ఆలంబన అని బీసీ ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. బీసీ భవన్ లో జరిగిన రాజ్యాంగ దినోత్సవ సంబరాలలో వారు పాల్గొని ప్రసంగించారు. 1949లో ఇదే రోజున అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మన రాజ్యాంగ సభ ఆమోదించిందని వారు తెలిపారు. రాజ్యాంగం లేని పాత రోజుల్లో.. ఈ దేశంలో మనువాదమే రాజ్యమేలి, మూలవాసులైన బీసీలకు బానిసత్వమే దక్కిందని వారు పేర్కొన్నారు. బహుజనుల రిజర్వేషన్లను, సమాన హక్కులను సహించని అగ్రవర్ణ కుల దురహంకారులు.. నేడు రాజ్యాంగాన్ని రద్దు చేయాలని, మనుధర్మాన్ని ప్రతిష్టించాలని కుట్రలు పన్నుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కుట్రలను అడ్డుకునే దిశలో బహుజనులు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ దేశంలో రాజ్యాంగం పక్కకు పోయిననాడు వేల సంవత్సరాల మనువాద బానిసత్వమే మళ్లీ ప్రజలకు మిగులుతుందని, కులదురహంకారులు తమ స్వార్థ ప్రయోజనాల కోసమే రాజ్యాంగం పై దాడి చేస్తున్నారని హెచ్చరించారు.అగ్రవర్ణాల కుట్రలను తిప్పి కొట్టి రాజ్యాంగ రక్షణకై బీసీ బిడ్డలందరం సమరభేరి మోగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ గడ్డపై మెజార్టీ వర్గమైన బీసీల హక్కులు నిలబడాలని, కులగణనని సత్వరం పూర్తి చేసి బీసీబిడ్డలకు రిజర్వేషన్లు, సామాజిక వాటాను అందించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ వద్దేపల్లి మనోహర్, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ ఐక్య వేదిక జిల్లా నాయకులు కనుకుంట్ల మల్లయ్య, పిట్టల రవీందర్, పెద్దొల్ల చంద్రకాంత్, నస్పూరి అఖిల్ పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/జూలపల్లి




యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజునజూలపల్లి మండలంలోని మోడల్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మోడల్ కాలేజ్ ప్రిన్సిపల్ షాదుల్ పాల్గొని ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువశక్తి వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్ సందనవేణి ఓమేష్ మాట్లాడుతూ, మన దేశ రాజ్యాంగం 1949 నవంబర్ 26న అంగీకరించబడింది, 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది. ఇది మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మౌలిక నిర్మాణాన్ని అందించిన ఒక గొప్ప పత్రం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపుదిద్దుకున్న ఈ రాజ్యాంగం మన దేశ ఐక్యత, సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువలను పరిరక్షిస్తుంది మన రాజ్యాంగం విశ్వవ్యాప్తంగా అత్యంత విస్తృతమైనదిగా ప్రసిద్ధి చెందింది. ఇందులో ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ప్రభుత్వ వ్యవస్థను సమతూకంగా నిర్వహించే మార్గదర్శక సూత్రాలు ఉన్నాయని ఆయన అన్నారు . భారత రాజ్యాంగంపై వ్యాస రచన పోటీలు ప్రసంగ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార స్వామి, ప్రవీణ్, నవీన్ విద్యార్థులు రేవతి,అక్షయ, వర్షిత సాయిరాం వినీత్ వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు

ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ నవంబర్ 26



మహబూబ్ నగర్ జిల్లామహమ్మదాబాద్ మండలం లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూల వేసి ఘనంగా నివాళులు అర్పించారు 1949సం నవంబరు 26వ తేదిన భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ప్రవేశ పెట్టి దాదాపు 75 సంవత్సరాలు అయితే భారత రాజ్యాంగం మాత్రం 1950 జనవరి 26 అమలు అయింది అయితే నవంబరు 26ను భారత రాజ్యాంగ దినోత్సవంగాను జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగాను మనం జరుపుకుంటున్నాము డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యేక్క ఆశాలను సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం లౌకిక రాజ్యం రాజ్యానికి మతం కులం జాతి లేదు అందుకే భారత దేశపౌరులమైన మనం, మన పాలకులు రాజ్యాంగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి రాజ్యాంగ విలువులను ప్రచారం చేసినపుడే సమాజంలో హింసాత్మక దాడులు, మత విద్వేషాలు తొలగిపోవాలని మన పిల్లలు విజ్ఞానవంతులుగా ప్రతి రంగంలోనూ పోటి పడి మరి మన హక్కులను సొంతం చేసుకున్నప్పుడే నిజమైన రాజ్యాంగం అమలులోకి వస్తుంది ఈ కార్యక్రమంలో,టిపిసిసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఈ రాములు, మాజీ యంపిపి శాంతిరంగ్య నాయక్, ఆర్యా వైశ్య జిల్లా అధ్యక్షుడు అనంతయ్య, మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దోమ వెంకటేష్, మాజీ కో ఆప్షన్ రహీం, మాజీ సర్పంచ్ ఫాల్గుణ,డి. గోపాల్,కారోబార్ గోపాల్, నాగన్న, రవి నాయక్, రిటైర్ ముంతాజ్ ,ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ముసా, నీరటి యాదయ్య ,అశోక్ రేడ్డి, ఆలి బాయి,లాలైయ్య ఫసి, కేశవులు గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# బీటీ రోడ్డు పనులు పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నారాయణపురం టు ఆళ్లపాడు ఐదు కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ఆలపాడు గ్రామ కాంగ్రెస్ కమిటీ బృందం గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి బి అర్ ఎస్ పార్టీ నాయకులు నారాయణపురం రోడ్డు మీద అవాకులు చవాకులు పేలారే తప్ప తట్ట మట్టి కూడా పోయలేకపోయారు ఓట్ల కోసమే రాజకీయాలు చేసి ఓట్లు వేపించుకొని పత్తా లేకుండా పోయారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాంగ లోనే రోడ్డు నిర్మాణం పనులు శంకుస్థాపన చేసి పనులు పూర్తి చేస్తున్నందుకు ఆలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున మరియు గ్రామ ప్రజల తరఫున మన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క కి రుణపడి ఉంటామని తెలియజేస్తూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధికమైన మెజారిటీతో గెలిపించి గ్రామంలో జరగబోయే అభివృద్ధి పనులకు సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ కందుల పాపారావు గ్రామ శాఖ అధ్యక్షుడు బుంగ రాములు మందడపు రవి కందుల సత్యం వేల్పుల రమేష్ మరీదు రోశయ్యతదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ లో భారత రాజ్యాంగ దినోత్సవం

కూకట్ పల్లి ప్రజా గొంతుక




కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లో మంగళవారం హెచ్.ఎ.ల్ భారత రాజ్యాంగ దినోఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 75వ భారత రాజ్యాంగం దినోత్సవాన్ని హెచ్.ఎ.ల్ పరిశ్రమలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హెచ్.ఏ.ఎల్ డీజీమ్ హెచ్. ఆర్ సూర్యకుమార్ రావు ముఖ్య అతిధిగా విచ్చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభ లో వారు మాట్లాడుతూ అన్ని దేశాల రాజ్యాంగం కన్నా మన రాజ్యాంగం చాలా గొప్పదని రాజ్యాంగాన్ని కాపుడుకోవాల్సిన భాధ్యత అందరి పై వున్నదని ఈరోజు భారత దేశంలో ప్రశాంతంగా నివసిస్తున్నాం అంటే అది బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం అని వారు పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారానే అందరం అనేక హక్కుల పొందుతున్నమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ హెచ్.ఆర్ ప్రహ్లాద్, సత్యనారాయణ, రికగ్ని స్డ్ యూనియన్ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధానకార్యదర్శి శ్రీనివాసబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, కర్క నాగరాజు, చందర్రావు నాయక్, సిబ్బతుల్లాహ్, వెంకటపతి, షుకూర్,కుతాడి కృష్ణా, వెంకటేష్,అశోక్,నాగార్జున, కార్మిక్ సంఘ్ నాయకులు సుబ్బయ్య,శ్రీధర్,శ్రీనునాయక్ జీవన్,నాగేశ్వర్రావు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు పట్టు రమేష్,కిషన్ నాయక్, ప్రధాన కార్యదర్శులు శశి,చూడమన్, మాజీ అధ్యక్షులు వై. భాస్కర్ రావు,ఓబీసీ అధ్యక్షులు రవికుమార్ ముదిరాజ్, మధు, చలం, క్రాంతికుమార్,మహేందర్, శ్రీనివాస్,దీప్రాజ్,పరమేష్, ధనలక్ష్మి,మనోహర్,గడ్డం రమేష్,విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలే అమ్మలై సంబురంగా జరుపుతున్న అక్షరాభ్యాసాలు

కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్రను పోషిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



ఆడబిడ్డలు గర్భిణులైన నాటీ నుండి వారు తినే ఆహారమైన లేదా నవ మాసాలు నిండాక చేసుకునే శ్రీమంతమైన ఎంతో సంబరంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రదేశం అంగన్వాడికేంద్రం. ఈ అంగన్వాడి కేంద్రాలు ఆడబిడ్డలకు రెండవ తల్లిలా సమాజంలో ముఖ్యమైన భూమికను పోషిస్తున్నాయి. ఇలా జరిగే ముఖ్యమైన కార్యక్రమాలలో ప్రముఖంగామంచిర్యాల జిల్లా, తాండూర్ మండలంలోని మాదారం-3 అంగన్వాడి కేంద్రం ముందంజలో ఉంది. అంగన్వాడి కేంద్రంలో విధులు నిర్వహించే కుశ్నపల్లి మీనా తన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందించే పోషకాహారనందిస్తూ, సకాలంలో గర్భిణీలకు, పిల్లల తల్లులకు ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు తెలియజేస్తూ పలు కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తుంది. ఈ కార్యక్రమాలలో భాగంగానే సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో పిల్లలకు అనే పాపకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, పిల్లలు ప్రభుత్వ అందించే పోషకాహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కుశ్నపల్లి మీనా, గర్భిణీ స్త్రీలు, పిల్లలు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బిజెపి ప్రభుత్వ విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్ అన్నారు.మండల కేంద్రంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలు విధానాడాలని నిరసన కార్యక్రమం చేశారు అనంతరం మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని సౌలంబన తాకట్టు పెడుతుందని నిత్యం స్వదేశీ జపం చేసి విదేశీ సంస్థలకు సాగిలం పడుతుందని మన జాతీయ వనరులను సంపదను లూటీ చేస్తున్నదని పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డి విరిచిందని 2016లో పార్లమెంట్లో కనీసం రైతులకు మద్దతు ధర హామీ ఇంతవరకు పూసే లేదని రైతుల డిమాండ్ ప్రకారం(సి-50) పెట్టుబడి ఖర్చు బోనస్ ఇవ్వాలని అన్నారు సామాన్యులకు ఆర్థిక భారాలు మోపుతూ పెట్టుబడిదారులు కార్పోరేటి కరణ చేస్తూ బడా వ్యాపార సంస్థలకు రాయితీలు ఇస్తూ చిన్న సంస్థలను మూతపడేలా చేస్తున్నాయని ప్రభుత్వ సంస్థలు ప్రైవేటుపరం చేస్తూ చేస్తున్నాయని బొగ్గు వేలం ప్రక్రియను తీసుకొస్తున్నదని కార్మికుల హక్కులతో కాపాడుకున్న 29 కార్మిక చట్టాలను విభజిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ అవుట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అటవీ హక్కుల చట్టం ఎఫ్.ఆర్.ఏ కఠినంగా అమలు చేయాలని అటవీ మైనింగ్ చట్టాలను సవరణ నిబంధనలను ఉపసంహరించుకోవాలని పని భద్రత కల్పించాలని ఇలా అనేక కార్మిక హక్కులు చట్టాలను రైతులు ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.

# కొండారెడ్డిపల్లి అష్టదిగ్బంధం: మీడియా, రాజకీయ నాయకులకు నో ఎంట్రీ

ప్రజా గొంతుక /నాగర్‌కర్నూల్ జిల్లా:



కొండారెడ్డిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి అంతిమయాత్ర ప్రభుత్వ ఆంక్షల నడుమ కొనసాగింది. 85 ఏళ్ల సాయిరెడ్డి, 22న ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనకు సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యుల వేధింపులే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపించారు.గ్రామంలో ఆంక్షలు:పోలీసులు కొండారెడ్డిపల్లిని పూర్తిగా అష్టదిగ్బంధం చేశారు. మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు గ్రామంలోకి ప్రవేశించకుండా గ్రామంలోని రహదారులను బారికేడ్లతో మూసివేశారు. ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముందు రోడ్డును క్లోజ్ చేయడంతో, మృతదేహాన్ని ఇరుకు గల్లీ మార్గాల ద్వారా తరలించారు.స్థానికుల విచారం,14 ఏళ్ల పాటు గ్రామ సర్పంచ్‌గా కొనసాగిన సాయిరెడ్డి, గ్రామస్తుల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న నాయకుడిగా పేరొందారు. అయితే భయంతో చాలా మంది స్థానికులు ఆయన చివరి చూపుకు కూడా రాలేకపోయారు. గ్రామ ప్రజలు తమకు అత్యంత ఆప్తుడిని కోల్పోయిన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనకు సంబంధించి ప్రభుత్వ చర్యలు, పోలీసుల వ్యవహారం ప్రజల్లో,చర్చనీయాంశమయ్యాయి. గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు సాయిరెడ్డి మరణంపై న్యాయసాయం కోరుతున్నారు. సాయిరెడ్డికి ఇదే చివరి వీడ్కోలు అవుతుందని ఎవరూ ఊహించలేదు అని వారు తమ బాధను వ్యక్తం చేశారు.ఘటనా స్థితిని పర్యవేక్షించిన అధికారులు, ఆంక్షల పరిపాలనపై వివరణ ఇవ్వాల్సి ఉంది.

# హామీలను అమలు చేయులి

మలిదశ ఉద్యమకారుడుసంగిశెట్టి క్రిస్టఫర్

భువనగిరి నవంబర్ 26 ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని.మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో తెలిపారు రాష్ట్ర సాధన ఉద్యమంలో అనేకమంది ఉద్యమకారులు త్యాగాలు చేసి నేడు నడిరోడ్డు మీద అడ్డ కూలీలుగా జీవిస్తున్నారని అలాంటి వారిని గుర్తించి ఆదుకోవాలని వారికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు సంక్షేమ పథకాలు చేపడుతుందని వాటిని ఉద్యమకారులు స్వాగతిస్తున్నారని అలాగే ఉద్యమకారులకు కూడా ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యమకారుల బంధుగా నిలిచిపోవాలని ఆయన అన్నారు ప్రభుత్వంపై ఇప్పటికే ఉద్యమకారులకు ఆశలు చిగురేత్తాయని వాటిని అమలు చేసి చిత్తశుద్ధిని నిలుపుకోవాలన్నారు.

## ప్రమాణ స్వీకారం, నూతన భవన ప్రారంభోత్సవంలో పట్నం మహేందర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



మేడ్చల్-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, కార్యదర్శి డైరెక్టర్లు కొలన్ మాధవ రెడ్డి గాదె వినోద్ ల ప్రమాణ స్వీకరణ సందర్భంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తెలంగాణ గ్రంథాలయ పరిషద్ చైర్మన్ డా. ఎం.డీ రియాజ్, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిలు ప్రమాణ స్వీకరణ మహోత్సవం నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రకాష్ గౌడ్,జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు గణేష్, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి,ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు,ఐఎన్టీయుసీ నాయకులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు రూ:1,30,38,600/- విలువ గల గంజాయి దహనం.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం



కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు రూ:1,30,38,600/- విలువ గల 521.544 కిలోల గంజాయి దహనం.రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా 2021 సంవత్సరం నుండి వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 64 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత గంజాయి 521.544 కిలోలను, యన్.డి.పి.యస్. చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, న్యాయాధిపతుల ముందు కేసు ప్రాపర్టీని యఫ్.యస్.ఎల్. కొరకు శాంపిల్ తీసి మిగిలిన మొత్తాన్ని కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో మంగవారం రోజున కరీంనగర్ జిల్లా మానకొండూర్ వెంకటరమణ ఇన్సినేటర్ ఫ్యాక్టరీ వద్ద పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేశామని, దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారు 1,30,38,600/- రూపాయలు ఉంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ సీపీ కమిటీ సభ్యులైన సి. రాజు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామగుండం, గోదావరిఖని ఎసిపి ఎం .రమేష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, సిసిఆర్బీ ఇన్స్పెక్టర్ జి. సతీష్ , మల్లేష్ అడ్మిన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో దహనం చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఎన్ డి పి ఎస్ యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన కేసులలో నిల్వ ఉన్న గంజాయినిమంగళవారం రోజున దహనం చేయడం జరిగిందని తెలియజేశారు.కొందరు దురుద్దేశ్యంతో అక్రమార్జనలో భాగంగా అక్రమ గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం స్థానిక, స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ కు కూడా అమలు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్.డిసిపి అడ్మిన్ సి.రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, జైపూర్ ఎసిపి ఎ.వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ఏ.ఆర్ ఏసిపి సుందర్రావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ ఐ లు దామోదర్ మల్లేశం లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కి ఎంపికైన రాహుల్ విజ్ఞాన్ విద్యార్థిని రుత్విక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో ఈ నెల 23న జరిగిన సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ అండర్-10 బాలికల విభాగంలో 300 మీటర్ల పరుగు పందెం లో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థిని ఆత్మకూరి రుత్విక జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యింది.డిసెంబర్ ఒకటవ తేదీన మంచిర్యాలలో జరిగే అథ్లెటిక్స్ పాల్గొంటుందని పాఠశాల యాజమాన్యం తెలిపారు.ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్ మరియు రాష్ట్ర స్థాయి స్థాయి కి ఎంపికైన రుత్విక లను రాహుల్ విద్యాలయం చైర్మన్ డాక్టర్ డి ఎన్ కుమార్,డాక్టర్ ప్రతిభ మరియు టీవీపీసీ శాస్త్రి తో పాటు ప్రిన్సిపాల్ వర్మ రాజు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది అభినందనలను తెలియజేశారు.

## చర్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో ని వివిధ కార్యక్రమాలకు విచ్చేసిన భద్రాచలం శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.లక్ష్మీ కాలనీ గుంపున గూడెం ఎన్ ఆర్ ఈ జీఎస్ పథకం ద్వారా సంయుక్తంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన. చేయడం జరిగింది లక్ష్మీ కాలనీ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో సుమారు కోటి 39 లక్షల రూపాయలతో సిసి రోడ్ లు శంకుస్థాపన మరియు మూడు లక్షల 50 వేల రూపాయలతో పౌల్ట్రీ ఫామ్ లకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది.ముఖ్యంగా చర్ల మండలం ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఇంకా రాబోయే రోజుల్లో మరెన్నో పథకాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం దినోత్సవ సందర్భంగా కులమత బేధాలు లేకుండా అంతా సమానత్వంతో ఈ ప్రభుత్వ పాలన సాగుతుందని తెలియజేశారు చర్ల కస్తూర్బా పాఠశాల బాలికలకు పలు సూచనలు సలహాలు చేశారు వారి ఆరోగ్యం మరియు వసతులపై ఆరా తీశారు.పలు సమస్యలు తెలుసుకున్నారు.ఎటువంటి సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని విద్యార్థులను. ఎమ్మెల్యే కోరారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, మహిళ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ.మడకం పద్మ. ఇందల బుచ్చిబాబు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు సామాగ్రి వితరణ.



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ బూడిద శరిష్మా- ప్రియతమ్ ల వివాహన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ జెడ్పిహెచ్ఎస్ (బాలుర) పాఠశాలకు 52 వేల రూపాయల విలువ గల 2 వాటర్ ఫ్రిడ్జ్ లు, ఉపాధ్యాయ సిబ్బందికి 10 కుర్చీలను మంగళవారం పాఠశాలకు అందజేసి బూడిద శరిష్మా- ప్రియతమ్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమిరిశెట్టి శారద, ఉపాధ్యాయులు, సిబ్బంది నూతన దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి, బూడిద అంజలి- స్వామి, దొడ్ల సందీప్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

## వర్ధన్నపేట సబ్ సెంటర్ ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డీ. ఎం.అండ్.హెచ్.ఓ డాక్టర్.మోహన్ సింగ్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వర్ధన్నపేట సబ్ సెంటర్ తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మోహన్ సింగ్ మంగళవారం రోజున సబ్ సెంటర్ డాక్టర్ మరియు స్టాఫ్ తో మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని సమాజ ఆరోగ్య నిర్మాణానికి పాటుపడాలని తెలిపారు. అనంతరం ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. జాతీయ ఆరోగ్య ఆల్ ప్రోగ్రామ్స్ 100% టార్గెట్ రీచ్ కావాలని స్టాప్ ను మరియు డాక్టర్ కు తెలియపరచడం జరిగింది. సబ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్. మౌనిక, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ కమిటీల నిర్వహణ కార్యక్రమం.




శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 26:

మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని బీజేపీ "బూత్ కమిటీ ఎన్నికల నిర్వహణ" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా మండలంలోని అల్లీపూర్ గ్రామంలో బూత్ కమిటీ ఎన్నికల నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి, అశోక్ సాదుల, సుదర్శన్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని తెలియజేశారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లీపూర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ కుమార్, ఓబీసీ మండల అధ్యక్షులు శివ రాములు, సభ్యత్వ ఇంచార్జు సుధాకర్, శంకర్ , బీజేపీ నాయకులు వెంకటేష్, శ్రీకాంత్, రాములు, కృష్ణ, మహేష్, శ్రీనివాస్, సాగర్, అశోక్, నర్సింలు, ప్రసాద్, గణేష్, అభిలాష్, నరేష్, శ్రీకాంత్, పోచయ్య, మల్లేష్, శంకర్, విఠల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ







ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

వరంగల్ నుంచి పెద్దపల్లి వెళ్తున్న మంత్రి కొండా సురేఖ సుల్తానాబాద్ మార్కెట్ చౌరస్తా వద్ద గల రోడ్డుపై చెప్పులు లేకుండా వెళ్తున్న ఒక బిహార్ పాపను చూసి చలించి పోయారు.వెంటనే తన కాన్వాయ్ ని ఆపి, సిబ్బందితో పక్కనే చెప్పుల దుకాణం వద్దకు వెళ్ళి ఆ చంటి పాపకు చెప్పులు కొని ప్రత్యేకంగా అందజేశారు. ఆ పసి పాపకు బట్టలు కూడా కొనిచ్చి మంత్రి సురేఖ మానవత్వాన్ని చాటుకున్నారు.

## మాలల సింహగర్జన కు తరలి రావాలి

కూచిమల్ల నాగేష్, మాల మహానాడు మండల అధ్యక్షులు

వలిగొండ నవంబర్ 26 ప్రజా గొంతుక ప్రతినిధి



హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో డిసెంబర్ 1న జరగబోయే మాలల సింహగర్జనకు మండలంలోని అన్ని గ్రామాల నుండి మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మాలలు అంటే మంచికి, వీరత్వానికి, మేద సంపత్తికి ప్రతీక అని అలాంటి మాలల మహోన్నతమైన చరిత్రకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కోవాలని అన్నారు. మాలలకు దక్కాల్సిన రిజర్వేషన్ల ఫలాలు దక్కకుండా చేసి అణచివేయాలని చూస్తున్నారని, ఇది మాలల అస్తిత్వానికి, ఉనికికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. మహర్ వీరుల పోరాటస్ఫూర్తితో డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాలల సింహగర్జన కార్యక్రమానికి మాల కుటుంబ సభ్యులు నేను సైతం అంటూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత మాలల అందరి పై ఉందన్నారు. కావున ఈ సభకు అందరూ తరలివచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మాలల ఐక్యతను, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాలని కోరారు

# భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ పట్టణంలో పలువురు యువకులు రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ రాజ్యాంగ ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ 1949సం నవంబరు 26వ తేదిన భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ప్రవేశ పెట్టి దాదాపు 75 సంవత్సరాలు అయితే భారత రాజ్యాంగం మాత్రం 1950 జనవరి 26 అమలు అయింది అయితే నవంబరు 26ను భారత రాజ్యాంగ దినోత్సవంగాను జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగాను మనం జరుపుకుంటున్నాము డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యేక్క ఆశయాలనుసమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం లౌకిక రాజ్యం రాజ్యానికి మతం కులం జాతి లేదు అందుకే భారత దేశపౌరులమైన మనం, మన పాలకులు రాజ్యాంగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి రాజ్యాంగ విలువులను ప్రచారం చేసినపుడే సమాజంలో హింసాత్మాక దాడులు, మత విద్వేషాలు తొలగిపోవాలని మన పిల్లలు విజ్ఞానవంతులుగా ప్రతి రంగంలోనూ పోటి పడి మరి మన హక్కులను సొంతం చేసుకున్నప్పుడే నిజమైన రాజ్యాంగం అమలులోకి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కుంబోజి రవి, చెలిమెల మల్లేష్, ఎల్లే రాజేష్, బొమ్మ కంటి అనిల్ కుమార్, కండ్లపల్లి సాయికుమార్ మామిడాల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ కు పూర్వ వైభవం. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి




బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు.ఈనెల 29 తేదీన చేపట్టే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ,29 న జరిగే దీక్షా దివాస్ కు జిల్లా నలుమూలల నుండి భారీగా తరలి రావాలని కోరారు.ఒక్క చుక్క రక్తం కారకుండా తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన మన అధినాయకులు కేసీఆర్.పాదయాత్రలు, రహదారుల దిగ్బంధం, రాస్తారోకోలు, ఎన్నో నిరసనలతోనే ఉద్యమం జరిగిందని గుర్తు చేశారు..! దేశమే ఆచర్యపోయే విధంగా జరిగిన ఆనాటి ఉద్యమాన్ని గుర్తుచేసుకోవడానికే దీక్షా దివాస్ అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని..! కాంగ్రెస్ చేస్తున్న మోసాల పై గ్రామాల్లో చర్చ పెట్టాలన్నారు..! మళ్ళీ బిఆర్ఎస్ కు పూర్వ వైభవం రావాలంటే గడపగడపన చర్చ జరగాలని అన్నారు.!ఉద్యమంలో కెసిఆర్ కరీంనగర్ లో నిర్వహించిన సింహగర్జన కు జనాలు స్వచ్ఛందంగా వచ్చారని గుర్తు చేశారు..!మళ్ళీ ఆ రోజులు రావాలి, ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉంది.!ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ కార్యాలయంలో భారత రాజ్యాంగం దినోత్సవం నిర్వహించారు

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 26



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం ఉమ్మడి గండీడ్ మండలంలోని పిఎసిఎస్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో. పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఓ ఎస్ డి సూర్యచంద్రరావు, మేనేజర్ వెంకటయ్య, డి ఎల్ ఎన్ రెడ్డి, సూపర్వైజర్ శ్రీహరి, అక్షిత్, సీఈఓ ఆశన్న, పి ఎ సి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 26



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం జరిగింది భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉంది పరిపాలన అంశాలు కాకుండా స్వేచ్ఛ సమానత్వం హక్కులు సామాజిక ఆర్థిక బేధాలు వివక్ష లేకుండా ప్రజలను దేశంగా కలిపి ఉంచడంలో రాజ్యాంగానికి ఎంతో కీలక పాత్ర ఉంది. అయితే 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది ఈ రోజునే 2015 నుంచి భారత రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నాం భారత రాజ్యంలో మూడు వందల తొంభై ఐదు ఆర్టికల్స్ ఎనిమిది షెడ్యూల్స్ ఇరవై రెండు భాగాలతో ఏర్పడిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం గత ఏడు దశాబ్దాలుగా జరిగిన మార్పుల్లో ప్రస్తుతం భారత రాజ్యాంగంలో 448 ఆర్టికల్స్ 12 షెడ్యూల్స్ 25 భాగాలు ఉన్నాయి స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఈ రోజుకు ఉన్న ప్రాధాన్యత అటువంటిది భారత రాజ్యాంగం అనగానే ప్రతి ఒక్కరికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గుర్తుకు వస్తారు రాజ్యాంగం కమిటీకి చైర్మన్గా ఉన్న అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పనకు నాయకత్వం వహించారు భారత రాజ్యాంగం మూలాలు 1935 నాటికి భారత ప్రభుత్వ చట్టంలో ఉన్నాయి ఇది సర్వ భౌమ ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా దేశ భవిష్యత్తు నిర్వహించడానికి రూపొందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది అయితే ఇందుకు సంబంధించిన భారతదేశ స్వాతంత్రానికి కొన్ని నెలల ముందు 1946 డిసెంబర్ 6న రాజ్యాంగ పరిషత్ ఆవిర్భావం జరిగింది అప్పటి నుంచి 1949 నవంబర్ 26 వరకు రాజ్యాంగానికి ఒక రూపు తీసుకురావడానికి పెద్ద యుద్ధమే సాగింది రాజ్యాంగాన్ని రూపొందించినందుకు 1947లో కమిటీ ఏర్పడింది దానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షుడుగా ఉన్నారు. రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి రాజ్యాంగం రాయడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బోయ మల్లేష్, కె.వెంకటయ్య,కె.సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలలోని ఫర్నిచర్ ను ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 26 :




మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలను పేద విద్యార్థుల ఉన్నత చదువులకై మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా తన సొంత నిధులతో, లక్షలు ఖర్చుపెట్టి నూతన హంగులతో మోడల్ పాఠశాలను నిర్మింప చేస్తుంటే కొందరు గుర్తు తెలియని దుండగులు సోమవారం రాత్రి పాఠశాలలోకి చొరబడి తలుపులను ధ్వంసం చేసి, గోడలపై వేసిన జాతీయ నాయకుల ఫోటోలను, తరగతి గదిలో ఏర్పాటు చేసిన గ్రీన్ బోర్డులను ధ్వంసం చేసిన దుండగులు. పాఠశాలలోని సామాగ్రికి ఫర్నిచర్ ని ధ్వంసం చేసినటువంటి దుండగులను వెంటనే పట్టుకొని శిక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులు పోలీసు వారిని కోరుకుంటున్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందంతో మరియు పిఎన్జి యువసేన సభ్యులతో మండల స్థానిక పోలీసులు ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, వీరస్వామి,సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలోవారాల గణేష్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు దావూద్ , ఈసారి శ్రీనివాస్ గౌడ్, సరిగారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవన శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్



ప్రజా గొంతుక/ కేసముద్రం/ నవంబర్/ 26

కేసముద్రం మండలం విలేజ్ కేసముద్రం గ్రామంలో ఏన్ఆర్ఈజిఎస్ నిధులతో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్వాడి భవన నిర్మాణాన్ని శంకుస్థాపన చేసిన లిమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, ఎంపిడిఓ విజయ క్రాంతి,డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,వేముల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంకేపల్లి నారాయణ రెడ్డి,చింతకుంట్ల యాదగిరి,మాజీ ఉపసర్పంచ్ వెంకన్న,గ్రామ కమిటీ అధ్యక్షులు,మండల నాయకులు,జిల్లా నాయకులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు...

# ఆర్టీఐ చట్టాన్ని సద్వినియోగించు కోవాలి వంటేపాక శ్రవణ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వంటేపాక శ్రవణ్ కుమార్ అన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి.. వంటేపాక శ్రవణ్ కుమార్ కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని, అధికారుల్లో జవాబుదారీతనం కొరవడిందని ఆందోళన వ్యక్తంచేశారు. నిర్ణీత సమయం లోపు సమాచారం అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చని, ఇక్కడా స్పం దన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా రజినీ ప్రియ రెడ్డి,శివ,బత్తుల మహేష్ గౌడ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్స్ అవగాహన సదస్సు నిర్వహించిన ధర్మ సాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్




ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

ఈరోజు ధర్మసాగర్ పిఎస్ పరిధిలోని రాంపూర్ గ్రామంలో గల చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ నందు విద్యార్థులతో ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై ధర్మసాగర్ సైబర్ క్రైమ్స్ అవగాహన, మహిళా భద్రత, 100 %ఋఖఅశ్రీ% గురించి మరియు గంజాయి లాంటి మత్తుమందుల గురించి అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడం అయినది. ఇట్టి ప్రోగ్రాం లో పోలీస్ సిబ్బంది సలీం, వెంకటేష్ పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలి

/ సుర్కంటి మధుసూదన్ రెడ్డి ప్రజా గొంతుక న్యుస్ /చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణను సుర్కంటి మధుసూదన్ రెడ్డి-అనురాధ దంపతులు వారి కూతురు జోషికా రెడ్డి జన్మదిన సందర్భంగా దంపతులు నిర్వహించినారు ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ దాత మాట్లాడుతూ అయ్యప్ప మాల వేసుకున్న స్వాములకు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాను అయ్యప్పలకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నాము స్వామివారి అనుగ్రహంతో మా కుటుంబ సభ్యులందరికీ సుఖసంతోషాలతో ఉన్నాము ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడిచి స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వామివారి అనుగ్రహం పొందాలి అని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురు స్వామి సుక్క సుదర్శన్ తిరందాసు జగన్నాథం కుంటల శశికాంత్ బోరం రాజశేఖర్ రెడ్డి చింతల సుధాకర్ రెడ్డి బొడ్డు శ్రీను కడారి నరసింహ అనిల్ కుమార్ తూర్పాటి వెంకటేష్ బోరెం దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ప్రజలందరికీ పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మంగళ వారం సంగెం మండల కేంద్రంలోని కట్రపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికను చదివి,ప్రతిజ్ఞ చేపించినారు.

# సిపిఎం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పట్టణంలో డిసెంబర్ 15, 16, 17 తేదీలలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ పిలుపు నిచ్చినారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణంలో కందాల రంగారెడ్డి భవనంలో సిపిఎం మండల,%ఆ% మున్సిపల్ పట్టణ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు బండారి నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎండి. జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ప్రధానంగా చౌటుప్పల పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా మహాసభలలో గత మూడు సంవత్సరాల నుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన అనేక ప్రజా పోరాటాల గురించి చర్చించుకొని రాబోవు కాలంలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం, చిన్న నీటి వనరులకు కీలకమైన కాలువల పూర్తి కోసం, బస్వాపురం ప్రాజెక్టు, శివన్న గూడెం, గన్నమల్ల రిజర్వాయర్ల పూర్తి కోసం ఉద్యమాలు రూపొందించబోతున్నామని తెలియజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య పరంగా ఎదుర్కొంటున్న అత్యంత కీలకమైన ఎయిమ్స్ పూర్తిచేసి అన్ని రకాల వైద్యం అందించడంతోపాటు జిల్లా కేంద్ర హాస్పిటల్ మరియు ఏరియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్ని రకాల వసతులను డాక్టర్లను నియమించు వైద్యం అందించాలని, విద్య పరంగా భువనగిరి చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో జిల్లా కేంద్రంలో ఇంజనీరు, పీజీ కాలేజీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, మతోన్మాద భావజాలం పైన ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఈ మహాసభలలో చర్చించబోతున్నామని ఈ మహాసభల జయప్రదం కోసం ఈ ప్రాంత ప్రజలంతా అన్ని రకాలుగా సహకరించి ఆతిథ్యమిచ్చి మహాసభలను జయప్రదం చేయాలని జహంగీర్ గారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. పాషా, బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ నాయకులు చీర్క సంజీవరెడ్డి తడక మోహన్ రాయగిరి కృష్ణయ్య గోపగోని లక్ష్మణ్ దండా అరుణ్ కుమార్ శ్రీను ఉష్కాగుల రమేష్ పల్లె మధు కృష్ణ ఎండి ఖయ్యూం ఎండి రేష్మ రోడ్డసోని బత్తుల దాసు పల్లె శివ బోదాసు వెంకటేష్ ఆనగంటి రాజు బొడ్డు రాజు బత్తుల లక్ష్మయ్య తిగుళ్ల శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది

## సీఎం చంద్రబాబు, చాగంటి కోటేశ్వరరావు భేటీ

అమరావతి:ప్రజా గొంతుక



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ వేద పండితుడు చాగంటి కోటేశ్వరరావు గారిని ఆహ్వానించి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, యువతలో నైతిక విలువలను పెంపొందించడం అత్యవసరమని, వీటిలో మహిళల గౌరవం, పెద్దల పట్ల శ్రద్ధ, తల్లితండ్రుల మాటలకు విలువ వంటి అంశాలు ముఖ్యమైనవని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత ఈ విలువలను అనుసరించి సమాజంలో సద్వ్యవహారాలకు మార్గదర్శకులుగా నిలవాలన్న ఆయన సూచించారుఈ సమావేశంలో సీఎం చంద్రబాబు,చాగంటి కోటేశ్వరరావు వారిని శాలువాతో సత్కరించి, శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందించారు. ఇది ఆధ్యాత్మిక విలువలకు పునాది అని సీఎం అభిప్రాయపడ్డారూ.ముఖ్యమంత్రి చంద్రబాబు యువతకు నైతిక విలువలు నేర్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ చర్యలు సమాజంలో సానుకూల మార్పు

## ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుక

ప్రజా గొంతుక నవంబరు 26 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ




భారత రాజ్యాంగ హక్కులు ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలిఅంబేద్కర్ స్ఫూర్తినికొనియాడుదాంభారత రాజ్యాంగాన్ని గౌరవిద్దాంప్రపంచ దేశాల కెల్లా భారతదేశ రాజ్యాంగం గొప్పది అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి అని అభివర్ణించినఎస్.ఐ రామ్ మూర్తిడా, బుర్రి వెంకన్ననల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తాలూకా కమిటీ కన్వీనర్ జిల్లా రాములు.ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టార్చ్ దగ్గర భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండమల్లేపల్లి ఎస్.ఐ రామ్ మూర్తి యాదవ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూల అలంకరణ చేసి భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది,ఎస్.ఐ రామ్ మూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ద్వారా నిర్వహించడం అభినందనీయమన్నారు, భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అన్నారు,ప్రపంచ దేశాల కెల్లా భారతేశ్వర రాజ్యాంగం దృఢమైనటువంటిది గొప్పది అని యావత్ భరత దేశ ప్రజలకు భారత రాజ్యాంగం ద్వారా ప్రాథమిక హక్కులు విధులు బాధ్యతలను అందించిన మహోన్నతమైనటువంటి భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ రచన కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను పూర్తిగా తీసుకోవాలన్నారు, భారతదేశంలో ప్రజలందరికీ హక్కునిచ్చి మనిషిని మంచిగా చూసే గొప్ప సంకల్పాన్ని భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడ్డది అన్నారు, యువతీ యువకులు ప్రజలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు, కొండమల్లేపల్లి వి.ఓ డా కు నాయక్ ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న. డా,, బుర్రి వెంకన్న. వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందని అన్ని కులాల జాతుల వారికి సమాన హక్కులను కల్పించినటువంటి భారత రాజ్యాంగం గొప్పతనం గురించి వాళ్లు కొని ఆడారు ఈ కార్యక్రమంలో బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు ఏ ఐ ఎస్ ఎస్ డి నాయకులు ధర్మపురం శ్రీను. ఏకుల సురేష్ గ్యార యాదగిరి.డివిజన్ నాయకులు ఊరే సురేష్ చేపూరి రాజేష్ కందల వెంకన్న. కూర సాలయ్య అన్యపాక సంజీవ కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదరి.ప్రసాద్ చే పురి లక్ష్మయ్య. ఆడెపు.శోభన్ బాబు ఇరిగి రవి సహదేవ్ లు చంటి. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక విజయ్ కుమార్ డీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పెరిక వెంకటేశ్వర్లు కందుల చంటి తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు

## పలు బ్యాంకుల్లో నకిలీ ఆభరణాలు తనఖా పెట్టి బంగారంపై రుణాలు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

రోల్డ్ గోల్డ్ తో.గోల్డ్ లోన్ఖమ్మంలో బ్యాంకుల్ని కుదిపేసే కుంభకోణంఖమ్మం జిల్లాలో నయా కుంభకోణంపలు బ్యాంకుల్లో నకిలీ ఆభరణాలు తనఖా పెట్టి బంగారంపై రుణాలు ఆలస్యంగా గుర్తించిన బ్యాంకులు పలు బ్యాంకులకు భారీగా టోకరా విషయాన్ని గోప్యంగా ఉంచిన పలు బ్యాంకుల అధికారులుఏళ్లుగా తనఖాలో ఉన్న గోల్డ్ లోన్ నిర్వాహకులకు విడిపించుకోవాలంటూ సమాచారం ఇస్తున్న బ్యాంకులు వాయిదాల పేరిట కాలయాపన చేస్తున్న ఖాతాదారులను గుర్తించి అడ్రస్ వెరిఫై చేస్తున్న బ్యాంకర్లు పలు వాణిజ్య బ్యాంకుల్లో నకిలీ ఆభరణాలతో లోన్లు పొందినట్లు గుర్తించిన బ్యాంకు ఉన్నతాధికారులు జరిగిన కుంభకోణం బయటికి తెలిస్తే సంస్థ పేరు చెడిపోతుందని విషయాన్ని గోప్యంగా ఉంచుతున్న బ్యాంకర్లు గోల్డ్ లోన్ కుంభకోణంలో మొత్తం 15 మంది సభ్యులు ముఠాగా ఏర్పడి నయాదందాకు తెరలేపినట్లు గుర్తించిన పోలీసులు,బ్యాంకర్లు ఆభరణాలను సర్టిఫై చేసే బ్యాంకు అప్రైజర్లను విచారణ బ్యాంకు అప్రైజర్లు , ప్యూరిఫై మిషనరీలు సైతం గుర్తించకుండా ముఠా సభ్యులు బంగారు పూతతో ఆభరణాలు తయారు చేయించి ఉంటారని భావిస్తున్న బ్యాంకర్లు కుంభకోణం విలువ ఐదుకోట్ల వరకు ఉండవచ్చని అంచనా గోల్డ్ లోన్ ఫ్రాడ్ పై గుట్టుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం





సీనియర్ కళాకారులు "అలేఖ్య పుంజాల.డాక్టర్ సుబ్బరాజు నిభాను పూడి.ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

సమాజాన్ని పట్టిపీడిస్తున్న హెచ్ఐవి /ఎయిడ్స్ అనే సామాజిక రుగ్మతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండాలని సీనియర్ కళాకారులు తెలంగాణ నాటక సంగీత అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజాల సురభి నాటక నిపుణులు జాతీయ పౌరణిక జానపద నటులు డాక్టర్ నిభానుపూడి సుబ్బ రాజులు పిలుపునిచ్చారు. మధిర పట్టణంలో స్థానిక వర్తకసంఘ కల్యాణ మండపం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జిల్లా కలక్టర్ ముజమ్మి ల్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలోకళాజాత అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బానోత్ కళావతి బాయ్ ఆదేశాలు మేరకు జన సమూహ ప్రాంతంలో హెచ్ఐవి /ఎయిడ్స్ పై ప్రముఖ జానపద కళాకారుడు పీహెచ్ సి దెందుకూరు ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య ఏర్పాటు చేసిన "స్టాఫ్ ఎయిడ్స్ టాక్ ఎయిడ్స్" బులెటీన్ ను పెద్దలు అలేఖ్య సుబ్బరాజు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల రాజకీయ ప్రముఖులు సూర%శీ%శెట్టి కిషోర్ దారా బాలరాజు అద్దంకి రవి కుమార్ మొండెం లలిత, యన్నం కోటేశ్వరరావు, కర్ణాటి రామారావు మునుగోటి కళా పరిషత్ అధ్యక్షులు మునుగోటి వెంకటేశ్వరతదితరులు పాల్గొన్నారు.

## నవతరం ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

ఎర్రుపాలెం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం నందు నవతరం ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరిగాయి ,ఈ యొక్క కార్యక్రమంలో నవతరం అధ్యక్షులు కోట లోకేష్ నవతరం కార్యదర్శి మేకల రమేష్ నవతారం గౌరవ సభ్యులు బొబ్బిలిపాటి బాబురావు సగ్గుర్తి ముత్యాలరావు మరియు జమలయ్య పల్లె కంటి సుధీర్ గుడి మోహన్ రావు సుధాకర్ తక్కలపాటి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నవతరం అధ్యక్షులు కోట లోకేష్ మాట్లాడుతూ ఎంతో సుదినం ఈ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని రచించి దేశానికి అంకితం చేసి నేటికీ 75,సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నవతరం గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# చేనేత పద్మ సమైక్య



ప్రజా గొంతుక నవంబర్ 26 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

సమాఖ్యత చేనేత పద్మ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ కొండ రామ మోహన్ నేత ఈరోజు నా మీద నమ్మకంతో రాష్ట్ర కమిటీ లో వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి ఇచ్చినారు గత 30 సంవత్సరాల నుండి వివిధ సంఘాలలో పనిచేసిన అనుభవంఉన్నటువంటి వ్యక్తిగా గుర్తించి ఇవ్వటం జరిగినది. నాకు ఇచ్చినటువంటి పదవి నీ శక్తి వంచనలేకుండా అందర్నీ కలుపుకొని పనిచేస్తానని హృదయపూర్వకంగా తెలియజేస్తున్నాను. రాష్ట్ర నాయకులకు మరియు జిల్లా అధ్యక్షులకు అందరికీ నా యొక్క నమస్కారాలు తెలియజేస్తున్నాను. తిరందాసు వేణుగోపాల్. చేనేత పద్మ సమైక్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.

# సమస్యలపరిష్కారానికిఎమ్మెల్యే ను కలిసిన జర్నలిస్టులు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జర్నలిస్ట్ ల సమస్యలపై టీయుడబ్ల్యూజే 143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ సీనియర్ జర్నలిస్ట్ ఆస్కానీ మారుతి సాగర్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద ను కలిసి సమస్యలు తెలియజేసారు.సమస్యలను సానుకూలంగా విని స్పందించిన వివేకానంద త్వరలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివాజీ, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుధీర్ మంకాల, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి సీనియర్ రిపోర్టర్లు మాధవరెడ్డి, సంతోష్,రమేష్, గణేష్ రెడ్డి, రాజిరెడ్డి,కళ్యాణ్ పాల్గొన్నారు

# ముమ్మరంగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.. మంద అశోక్



బోనకల్ మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిరునోముల నారాయణపురం గ్రామాల్లో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ముమ్మరంగా సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలన ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల ప్రమాద బీమా తో పాటు సహజ మరణం చెందిన వారికి పదివేల రూపాయలు మట్టి ఖర్చుల కింద ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మైనేని రవికుమార్ సాదినేని హనుమంతరావు సూర్యదేవర రమేష్,చావ హనుమంతరావు కరివేద పిచ్చయ్య గొల్లపల్లి నాగమల్లేశ్వరరావు రావూరి నరేష్ గొల్లపల్లి రాధా మల్లాది లింగయ్య కరివేద లత,తదితరులు పాల్గొన్నారు.

# మా రెడ్డి సరోజినమ్మ వృత్తిపట్ల సంతాపం తెలిపిన గోపాల్ రెడ్డి..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



నల్గొండ జిల్లా అప్పాజీపేట గ్రామానికి చెందిన మారేడ్డి సరోజినమ్మ మృతి పట్ల బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి సంతాప వ్యక్తం చేశారు మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులు మా రెడ్డి వెంకట్ రెడ్డి మా రెడ్డి అంజిరెడ్డి కుమార్తెలను పరామర్శించారు

# పకడ్బందీగా డాటా ఎంట్రీ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిది)



మెదక్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో సర్వే డాటా ఎంట్రీని పరిశీలించారు. ఆపరేటర్లకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్వే డాటా ఎంట్రీని పకడ్బందీగా చేయాలని ఏలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. ప్రతి దరఖాస్తును ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఎంట్రీ చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి.



ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించం.ప్రభుత్వ పాఠశాల,కళాశాలలో విద్యార్థుకు,ప్రభుత్వ హాస్పిటల్లలో రోగులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):

కొల్చారం మండలం పోతన శెట్టిపల్లి గ్రామంలోని ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్ మరియు కేజీవీబీ పాఠశాలలో వంటగదిని ,వంటలను వండే వస్తువులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి,రైతులకు సత్వరమే వారి అకౌ%శీ%ట్లలో డబ్బులు జమ చేయాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని ఆదేశించారు.ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించమన్నారు. ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ లో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మిల్లర్లు సహకరించాలన్నారు.పౌష్టిక ఆహారాన్ని అందించాలిప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మంచి నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు.విద్యార్థులకు ఎలాంటి లోటు పట్లు లేకుండా చూడాలన్నారు.వంట గది,వంట సామగ్రిని ఎపుడు శుభ్రంగా ఉంచాలని,కేజీవీబీ పాఠశాల సిబ్బందికి సుంచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ద్వేయం ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ద్వేయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని చావలోని భావి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధితో గ్రామాలకు మహర్దశ వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తగుళ్ల సర్వయ్య యాదవ్ మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి జాలచిన సత్తయ్య యాదవ్ ఎరుకల రామలింగం గౌడ్ యాదగిరి రెడ్డి ఎరుకల శంకర్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి కామిశెట్టి రవి యాదగిరి రెడ్డి నరసింహా తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంట లో ఘోర రోడ్డు ప్రమాదం



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ద్విచక్ర వాహనం, ట్రాలీ ఢీకొని భార్య భర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. జమ్మికుంట పట్టణంలోని రైల్వే వంతెన పై ద్విచక్ర వాహనం, ట్రాలీ డికొనగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం కు చెందిన మొలుగుగరి రాజేష్, స్రవంతి కు తీవ్ర గాయాలయ్యాయి.సంఘటన స్థలానికి 108 చేరుకొని క్షతగాత్రులను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రి వైద్యులు ప్రథమ చికిత్స అనిదించారు.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు.

# తెలంగాణ పత్తి రైతుల రాష్ట్ర కో కన్వీనర్ గా చెల్పూరి రాము ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

వరంగల్ రైతు సంఘం కార్యాలయంలో నవంబర్ 25 న జరిగిన పత్తి రైతుల రాష్ట్ర సదస్సులో రాష్ట్ర కో కన్వీనర్ గా కరీంనగర్ జిల్లాకు చెందిన చెల్పూరి రాము ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ శోభన్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చెల్పూరి రాము మాట్లాడుతూ నా పైన నమ్మకం పెట్టుకొని నన్ను పత్తి రైతుల రాష్ట్ర కోకన్వీనర్ గా ఎన్నుకున్నందుకు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మరియు మూడు శోభన్ వివిధ జిల్లాల పత్తి రైతులకు ప్రతినిధులకు ప్రత్యేక విప్లవ వందనాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో పత్తి రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై పత్తి క్వింటాల్ కు రూ.7,521/- కనీస మద్దతు ధరను అమలు చేయాలని, ఎన్నికల బోనస్ హామి పత్తి క్వింటాల్కు రూ.475 చెల్లించాలని, తేమ శాతం పేరుతో పత్తి రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, వానాకాలం, యాసంగి పంటలకు రైతు భరోసా అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న రూ.2 లక్షల రైతు రుణమాఫీ రైతుల ఖాతాల్లో జమ చేసేంతవరకు రైతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలపై రైతాంగ పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు.



# ఆ డాక్టర్ చేతిలో ఒకరూ చస్తే కానీ చర్యలు తీసుకోరేమో?



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

హాస్పిటల్ లో జరిగింది నిర్లక్ష్యం అని తెలిసి కూడా అధికారులు, ఐఎంఏ మౌనం..! తమను కాపాడుకోవడం కోసమే ఐఎంఏ అంట? ఆ అధికారికి ములుగులో క్లినిక్ లు లేవా.. సంపాదించలేదా.. తమపై ఎందుకు చర్యలు తీసుకుంటారు? అంటున్న యాజమాన్యంమున్సిపల్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా హాస్పిటల్ నిర్వహణ కొనసాగుతున్న పట్టించుకోని అధికారులుహాస్పిటల్ లో ఫైర్ సేఫ్టీ కరువు..! కాసులకు కక్కుర్తి పడి ఎవరూ కూడా చర్యలు తీసుకోవడం లేదని బాధితుడి ఆరోపణ న్యాయ పోరాటానికి పలు సంఘాలతో కలిసి ధర్నా పోరాటం చేపడితే గాని విచారణ మొదలు పెట్టరేమో అంటున్న హాస్పిటల్ బాధితుడు జర్నలిస్టు కృష్ణ

# హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

మండలంలోని పాల్వాయి గ్రామానికి చెందిన అందుగుల లాస్య కు నెల రోజుల క్రితం జ్వరం వచ్చింది అని ఆసుపత్రికి వెళ్ళగా బ్రెయిన్ లో వాటర్ జామ్ అయ్యాయని వైద్యులు తెలిపారు వెంటనే హైదరాబాదులోని ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు ప్రైవేట్ ఆస్పత్రిలో లక్షల రూపాయలు ఖర్చవుతుండంతో హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ కు తెలపడంతో 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు తండ్రి సైదులు ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు ఎవరైనా దాతలు ఉంటే ముందుకు రావాలని తన కొడుకును బ్రతికించాలని కోరుతున్నాడు ఈ కార్యక్రమంలో సభ్యులు అన్వేష్ రెడ్డి, కేస నరేష్, సాయి చంద్ర ,రిషి ,అంజి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబర్చిన అక్షయ హై స్కూల్ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: హాలియా: నవంబర్:26



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ పరిధిలో గల అక్షయ హై స్కూల్విద్యార్థులు కె.చంద్రశేఖర్, ఎస్.కె.సనావుల్లా రాష్ట్రస్థాయి అండర్ -17 నెట్ బాల్క్రీడలకు ఎంపికై ఈ నెల 23, 24, 25 తేదీలలో మహబూబాబాద్ లోని కేసముద్రంలోనిర్వహించిన 68 వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ - 17 విభాగంలో చక్కటి ప్రదర్శనకనబరిచి నల్లగొండ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిచక్కటి క్రీడా నైపుణ్యం కనబర్చి,నల్లగొండ జిల్లా జట్టు తృతీయ స్థానం పొందడంలోకీలక పాత్ర పోషించారు. జిల్లాజట్టుకు ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారని పాఠశాలడైరెక్టర్ కుర్ర బిక్షపతి తెలిపారు. విద్యార్థులను, పి.ఈ.టి లను సన్మానించారు. ఈసందర్భంగా విద్యార్థులను డైరెక్టర్ వసీం ఫాతిమా , ప్రిన్సిపల్ సెబాస్టియన్,పి.ఈ.టి. మంగ్య నాయక్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులనుఅభినందించారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ నవంబర్: 26



డిసెంబర్ 2,3, 4వ తేదీలలో మిర్యాల పట్టణంలో జరిగే సిపిఎం 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు కొండేటి శ్రీను,మండల కార్యదర్శి కందుకూరు కోటేష్ లు కోరారు. సోమవారం నిడమనూరులో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ డిసెంబర్ 2న పదివేల మందితో బహిరంగ సభ ఉంటుందని, 3,4 తేదీలలో జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రతినిధులతో మహాసభలు జరుగుతాయని వారన్నారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో ప్రజల పక్షాన పార్టీ నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించుకొని పోరాటాలకు సిద్ధపడడానికి ఈ మాసభలో కార్యచరణ రూపొందించడం జరుగుతుందని వారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణకు కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ప్రజలను చైతన్యం చేస్తుందని, ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన సంక్షేమ పథకాలను వాగ్దానాలను అమలు చేయడంలో నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ప్రజల తరపున సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుందని వారన్నారు. ప్రజలందరికీ న్యాయం జరిగే వరకూ సిపిఎం ప్రజల తరపున పోరాటాలు నిర్వహిస్తుందని, పార్టీ నిర్వహించే పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని, డిసెంబర్ 2న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు ఈ సందర్భంగా ప్రజలను కోరారు. అనంతరం జిల్లా మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, నల్లబోతు సోమయ్య, ఆకారపు నరేష్,కుంచెం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, ఇంజమూరు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మండల దళిత సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

మండల దళిత సంఘం అధ్యక్షులు భరత్ కుమార్ కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సిములు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గుర్తు చేసుకుంటూ రాజ్యాంగ ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ 1949 సం "నవంబరు 26వ తేదిన భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ప్రవేశ పెట్టి దాదాపు 75 సంవత్సరాలు అయితే భారత రాజ్యాంగం మాత్రం 1950 జనవరి 26 అమలు అయిందని అన్నారు.అయితే నవంబరు 26ను భారత రాజ్యాంగ దినోత్సవంగాను జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగాను మనం జరుపుకుంటున్నాము. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయాలను,సమానత్వం,స్వేచ్ఛ సౌభ్రాతృత్వం,లౌకిక రాజ్యం రాజ్యానికి మతం కులం జాతి లేదని తెలిపారు.అందుకే భారత దేశపౌరులమైన మనం, మన పాలకులు రాజ్యాంగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి రాజ్యాంగ విలువలను ప్రచారం చేసినపుడే సమాజంలో హింసాత్మక దాడులు, మత విద్వేషాలు తొలగిపోవాలని అన్నారు.మన పిల్లలు విజ్ఞానవంతులుగా ప్రతి రంగంలోనూ పోటి పడి మన హక్కులను సొంతం చేసుకున్నప్పుడే నిజమైన రాజ్యాంగం అమలులోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల రాష్ట్ర నాయకులు, రాములు,సొసైటీ చైర్మన్ మొగులయ్య,డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, రాములు,వెంకట్రాములు,బి ఎస్.ఆంజనేయులు,అంజిలయ్య గౌడ్,జాలిల్,వెంకటయ్య గౌడ్,చెంద్రలింగం, మహిపాల్,రాఘవేందర్,జానకి రామ్,బచ్చిరెడ్డి,హరికృష్ణ, ఎల్లయ్య,వెంకటయ్య, రాంచెంద్రయ్య, వెంకటయ్య,కృష్ణ,గోపాల్,గోపాల్, రాములు,వెంకటయ్య, భీమయ్య,రాంచెంద్రయ్య, ఆంజనేయులు,బాబు, విష్ణు,వినోద్,శ్రీనివాస్, కృష్ణ,బాను,రాహుల్, మురళి,బబ్లు,రమేష్,పాల్గొన్నారు.

# మానవ హక్కుల వేదిక రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో స్రవంతి జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక స్రవంతి జూనియర్ కళాశాలలో మానవ హక్కుల వేదిక రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జరిపారు. విద్యార్థుల మధ్య జరిగిన సదస్సులో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్. తిరుపతయ్య మాట్లాడుతూ రాజ్యాంగం మౌలిక స్వరూపం, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలను విద్యార్థులకు వివరించారు. భారత రాజ్యాంగం కలలుగన్న భారతదేశంలో పౌరులందరికీ హోదాలోనూ, అవకాశాల్లోనూ సమానత్వాన్ని సాధించటం పౌరులందరికీ రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయాన్ని సమాన ప్రాతిపదికగా అందించడం పాలకుల కర్తవ్యంగా ఉండాలన్నారు. భారత సుప్రీంకోర్టు నిన్న భారత రాజ్యాంగంలోని ప్రవేశికలో 1976 లో 46 రాజ్యాంగ సవరణ ద్వారా సామ్యవాదం, లౌకికవాదం అనే పదాలను ప్రవేశపెట్టడం సరైనదే అని తీర్పు ఇవ్వటాన్ని ఆహ్వానిస్తున్నాం అన్నారు.చివరగా ప్రశాంత్ విద్యార్థులతో రాజ్యాంగ ప్రవేశికను చదివి, సామూహికంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త పుల్లూరి సంపత్ రావు మరో ముఖ్య వక్తగా పాల్గొన్నారు. స్రవంతి జూనియర్ కాలేజ్ యాజమాన్యం రెహమాన్, విజయ్ మరియు మానవ హక్కులు వేదికసభ్యులు అచ్యుత్, ప్రశాంత్, పవన్ లు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న హింస అరికట్టాలి.

మద్యం, మాదక ద్రవ్యాలే హింసకు కారణం. మల్లు లక్ష్మి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నల్లగొండ: నవంబర్ :26




హింసకు ప్రధాన కారణం మద్యం మాదకద్రవ్యాలేనని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు ఈరోజు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో హింస వ్యతిరేక దినం, జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా మల్లు లక్ష్మీ మాట్లాడుతూ దేశంలో నేడు మహిళలపై అనేక రకాల హింసలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు బహిరంగంగా మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్న సంఘటనలు సామూహిక అత్యాచారం చేసిన ఘటనలు చూస్తుంటే ఈ దేశంలో మహిళలకు ఇస్తున్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు సమాజంలో సగభాగం ఉన్న మహిళలే లేకుంటే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన ప్రభుత్వ విధానాల వలన మహిళల నిష్పత్తి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు మహిళలను రెండవ పౌరురాలుగా చూస్తున్నారని అన్నారు మహిళలు సగౌరవంగా తలెత్తుకునే రోజు వచ్చిన నాడే నిజమైన స్వాతంత్రం వచ్చిందని తెలిపారు భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఈరోజు భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని రాజ్యాంగపు ఫలాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా పోరాటాలు చేద్దామని తెలియజేశారు ప్రతి ఒక్కరూ హింసకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు రాష్ట్రవ్యాప్తంగా హింసకు వ్యతిరేకంగా ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు ఆరు గ్యారెంటీలలో బస్సు గ్యారంటీ తప్ప మిగిలినవి అమలు కావడం లేదని అన్నారు ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామన్న వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేటికీ అమలు కావడం లేదని అన్నారు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని సంవత్సరం గడిచిన కనీసం ఎక్కడ ఒక్క అడుగు ముందుకు వేయలేదని అన్నారు ప్రభుత్వము వెంటనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుంటే ప్రభుత్వంపై మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ,జిట్టా సరోజ, నిమ్మల పద్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మలపద్మ, చనబోయిన నాగమణి, సుల్తానా,మేకల వర్ణ, జిల్లా కమిటీ సభ్యురాలు ఇందిరా, కనుకుంట్ల ఉమా, కౌసల్య, ఉమాజంజీరాల,భార్గవి, పుష్ప, శశికళ,నాగమ్మ, లక్ష్మి, శీలంపద్మ, తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం చెట్లను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి





/ దూడల బిక్షం గౌడ్ బిజెపి మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డి గూడెం గ్రామం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హరితహారాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిగత 15 సంవత్సరాల నుండి కోట్లాది రూపాయలు వెచ్చించి జాతీయ రహదారికి మరియు గ్రామాల రోడ్ల వెంట మొక్కలు నాటి ట్యాంకర్ తో నీరు పోసి కూలీల ద్వారా మేకలు, పశువులు మేయకుండా కంచవేసి వాటి సంరక్షణకు పర్యవేక్షకుని నియమించి పెంచిన మొక్కలు ఇప్పుడు వృక్షాలుగా ఏపుగా పెరిగి పచ్చదనాన్ని పంచుతూ వాహనాలు విడుదల చేసే వాయువులను పీల్చి వాతావరణ శుద్ధి చేస్తున్న చెట్లను విద్యుత్తు తీగల సాకుతో చెట్లను కూల్చివేస్తున్నారనీ బిజెపి మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ దూడల బిక్షం గౌడ్ అన్నారు.విద్యుత్ తీగలకూ తాకితే కొమ్మలు నరికి వేయాలి లేదా కరెంటు స్తంభాలు ఎత్తు పెంచాలి కానీ పంతంగి గ్రామం నుండి హైవే మీదుగా అంకిరెడ్డిగూడెం స్టేజి (దివిస్ )వరకు ప్రోక్లైన్ సహాయముతో వరుస పెట్టి పీకించి వేళ్ళతో సహా నేల కూల్చడం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు.విద్యుత్తు తీగలను తాకిన కొమ్మలను నరకాలన్న కూల్చివేయాలన్నా విద్యుత్తు ఆఫ్ చేయాలి విద్యుత్తును ఆపకుండా చెట్లను కూల్చరాదు.కొమ్మలను కొట్టరాదు ఇట్టి కూల్చివేతలో సంబంధిత అధికారులకు అన్ని తెలిసి ఈ చెట్లను కూల్చి వేస్తున్నారని మా అభిప్రాయం ఎవరి స్వలాభం కోసం చెట్లను కూల్చివేస్తున్నారు సందర్శిస్తే వెంటనే అర్థమవుతుంది 17. 11.2024 నుండి మూడు రోజులపాటు పూల్చివేసిన చెట్ల కొమ్మలను రంపాలతో కట్ చేసి టాక్టర్ల ద్వారా తరలించినా ఇప్పటివరకు ఏ అధికారి పట్టించుకోలేదు, స్పందించలేదు పత్రిక ద్వారా తెలియజేసి నా ఎలాంటి చర్యలు తీసుకోలేదు వెంటనే చెట్లను కూల్చివేసిన ప్రదేశాలను సందర్శించి, పరిశీలించి విచారణ జరిపి ఏ స్థాయి వ్యక్తేయిన సంబంధిత చెట్లను కూల్చివేసిన వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో భత్తుల జంగయ్య గౌడ్ చినుకుని మల్లేశం యాదవ్ కట్ట కృష్ణ పబ్బు వంశీ ఉష్కాగుల నాగరాజు అంతటి నరేష్ చింతపల్లి వినయ్ రెడ్డి బండ శేఖర్ బొంగు రాజు గౌడ్ బొమ్మల రాజు జమ్ముల చందు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్ధంగా ప్రజాసేవలో బండారి గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 26 :



మెదక్ జిల్లా శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవ రత్న అవార్డు గ్రహీత,బీసీ నాయకులు బండారి గంగాధర్. గత కొన్ని సంవత్సరాల నుండి నిస్వార్ధంగా రాజకీయ పార్టీలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల పేద ఇంటి ఆడపడుచు పెళ్లిలకు జిల్లా వ్యాప్తంగా పుస్తె మట్టెలను అందిస్తూ, దేవాలయాల నిర్మాణంలో తన వంతుగా విరాళాలను అందిస్తూ మంచికి మారుపేరుగా, నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా అనతి కాలంలోనే పేరు ప్రఖ్యాతలు పొందిన రాజకీయ నాయకుడిగా గుర్తింపు పొందిన బండారి గంగాధర్. వందలాదిమంది ఆడపడుచు పెళ్లిలకు పుస్తె మట్టెలు అందిస్తున్నారు. ప్రజా గొంతుక పత్రిక ప్రతినిధితో బండారి గంగాధర్ తన సేవా కార్యక్రమాలను గురించి తెలపడం జరిగింది. దేవుడు ఆశీస్సులు, ప్రజలను దీవెనలతో రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో, అనునిత్యం మండల ప్రజల సంక్షేమం కోసం, హోర్నిశలు కృషి చేస్తానని తెలపడం జరిగింది. రాజకీయాలలో అటువంటి తెలివితేటలతో, పదునైన మాటలతో, కలుపుగోలుతనముతో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, అందరితో మమేకంగా ఉంటూ మంచి రాజకీయ నాయకుడిగా జిల్లా వ్యాప్తంగా పేరుపొందాడడంలో అతిశయోక్తి లేదు. ఏది ఏమైనప్పటికీ రాబోవు రోజుల్లో బండారి గంగాధర్ ఉన్నత పదవులను పొంది జిల్లా ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరుకుంటున్న బండారి గంగాధర్ యువసేన సభ్యులు, అభిమానులు ప్రజలు, శ్రేయోభిలాషులు.

# కామన్ స్కూల్ విద్యా విధానానికై ఉపాధ్యాయులు ఉద్యమించాలి

– ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి!!– ప్రాథమిక విద్య పట్ల ప్రభుత్వ వివక్ష ,నిర్లక్ష్యం సరైనది కాదు!– సర్వే పూర్తయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేసి పాఠశాలలకు పంపాలి– రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు అభినందనలు – టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యములో జరిగిన సమావేశములో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ మాట్లాడుతూ రాజకీయ నాయకుల పిల్లలైనా,అటెండర్ పిల్లలైనా ,కలెక్టర్ పిల్లలైనా, కార్మికుల పిల్లలైనా ఒకే దగ్గర చదువుకునే కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రభుత్వం వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కామన్ స్కూల్ విద్యా విధానం ద్వారానే పిల్లలందరికీ నాణ్యమైన,శాస్త్రీయమైన సమానమైన విద్య అందుతుందని వారు తెలిపారు. దీని ద్వారా మాత్రమే సమ సమాజ స్థాపన జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జిటి ఉపాధ్యాయులు అందరికీ ఓటు హక్కు కల్పించాలని, రాజ్యాంగ సవరణ చేయడానికి రాబోయే అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని వారు డిమాండ్ చేశారు. టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కోడిగూటి తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వము సర్వేల పేరుతో కుల గణన సర్వేను పూర్తిగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మాత్రమే అప్పజెప్పి ప్రాథమిక విద్యపై వివక్ష, నిర్లక్ష్యం చూపడం సరైనది కాదన్నారు.ప్రభుత్వము ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పెండింగ్ డీఏలను మరియు పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా అనిల్ కుమార్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నన్నబోయిన తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల టి పి టి ఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్, జిల్లా కార్యదర్శి కొండపాక తిరుపతి మరియు జమ్మికుంట మండల అధ్యక్షులు సీహెచ్ .బాబన్న, ప్రధాన కార్యదర్శి కొండపాక తిరుపతి మరియు సీనియర్ నాయకులు గుంటి ఎల్లయ్య అభినందనలు తెలియజేశారు.ఈ సమావేశములో జిల్లా, మండల బాధ్యులు ప్రభాకర్ శకుంతల, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల సోషల్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:





జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో "రాజ్యాంగ దినోత్సవాన్ని" పురస్కరించుకొని పాఠశాల సోషల్ సైన్సెస్ క్లబ్ ఆధ్వర్యంలో ,రామకృష్ణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సమన్వయకర్తగా వివిధ కృత్యాలు విద్యార్థులు నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో పాఠశాల ఇన్చార్జి ప్రదోపాధ్యాయులు,ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ రాజ్యాంగ చారిత్రాత్మక పత్రం మన దేశ పౌరులందరికీ న్యాయం, సమానత్వం,స్వేచ్ఛ నిర్దేశించే మన ప్రజాస్వామ్య దేశానికి పునాదిగా ఉన్నది రేపటి పౌరులుగా విద్యార్థులు రాజ్యాంగ ప్రాముఖ్యతను జీవితంలో అనుప్రయుక్తం చేసుకునేలా సమాజ స్థాపనలో రాజ్యాంగం మనకు ఇచ్చిన ఫలాలను శక్తివంతంగా అందుకొని మెరుగైన జీవనం కోసం కృషి చేయాలని అన్నారు రాజ్యాంగం ప్రాముఖ్యత,పౌరుల హక్కులు,బాధ్యతలు,తదితర అంశాలపై వ్యాసరచన,వకృత్వ%శీ%,క్విజ్ పోటీలు నిర్వహించారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత,సురేష్,పద్మజా కిరణ్,బైప్రసన్న పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు ఎవరూ అడ్డు వచ్చినా సహించేది లేదు

అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించేలా వ్యవహరిస్తున్న మాలలు
వివేక్ వెంకటస్వామి డబ్బు, హోదాతో అడ్డుకోవాలనుకుంటే మేమెంటో చూపిస్తాం
మనమంతా కలసి ఉంటేనే రాజ్యాధికారాన్ని సాధిస్తాం
టి ఎమ్మార్పీఎస్ విజయోత్సవ సభలో టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజుమాదిగ
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :





గత 30 సంవత్సరాలుగా మాదిగ, మాదిగ ఉపకులాలకు అందాల్సిన రిజర్వేషన్ ఫలాలను మాలలే అనుభవించారని నేడు మాదిగ మాదిగ ఉపకులాలకు రాజ్యాంగ ఫలాలు అందించేందుకు సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చిందని ఎవరైనా అడ్డుకుంటే సహించేది లేదని టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ అన్నారు. మంగళవారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ధర్మం గెలిచిన టీఎమ్మార్పీఎస్ విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చినందుకు టీఎమ్మార్పీఎస్ విజయోత్సవ సభలు పెడుతుంటే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అంటూ మాలలు డిసెంబర్ 1న బహిరంగసభ పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల బెంచ్ ఎస్సీ వర్గీకరణను కొట్టివేసిందని ఆనాడు మేం ఏమి మాట్లాడలేదని నేడు సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తులతో వేసిన బెంచ్ అనుకూలంగా తీర్పు ఇస్తే మాలలు వ్యతిరేకించడం అంబేద్కర్ ను , రాజ్యాంగాన్ని అవమానించడమేనని అన్నారు. సమాజంలో ఎంత జనాభా ఉంటే అంత రిజర్వేషన్ ఉండాలని రిజర్వేషన్ అందిన వారు ఉద్యమంలో వెనుకుంటారని అందని వారు ముందుంటారన్నారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఎలా విడిపోతారో అలాగే తాము ఎబిసిడిలుగా విడిపోవాలనుకుంటున్నామని అందులో తప్పేముందన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి డబ్బు, హోదా, మీడియాతో మాలలను ఊసిగొల్పుతూ ఎస్సీ వర్గీకరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఎవరూ అడ్డుపడిన ఎస్సీ వర్గీకరణ ఆగదన్నారు. బహిరంగ సభలు పెట్టి ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, సుధాకర్ లు ఆపాలని చూస్తే మీ మీ నియోజకవర్గాల్లో రాబోవు రోజుల్లో ఒక్క మాదిగ ఓటు కూడా మీకు వేయనియ్యమన్నారు. ఎబిసిడి వర్గీకరణ న్యాయమైన డిమాండ్ కాబట్టే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఎస్సీలమంతా కలసి ఉంటే రాజ్యాధికారం సాధిస్తామని మాదిగలది, మాదిగ ఉపకులాలది మాకే కావాలంటే మాత్రం ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. అంతకు ముందు ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి టీఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిరసనోళ్ళ బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాషపంగు సత్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు జానయ్య, గండి బాలరాజు, రామస్వామి, కొత్తపల్లి వెంకన్న, సింగపాటి జంగయ్య, మామిడి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పాతకొట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్, నియోజకవర్గ ఇంచార్జి పిడమర్తి కమల్, మహిళా అధ్యక్షురాలు మాతంగి కళమ్మ, కత్తి సుజాత, కాసర్ల సుధాకర్, యల్క బాలరాజు, నర్సింహ్మా, వగ్గు వెంకన్న తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ %ఱ% పీజీ కళాశాలలో మంగళవారం రాజనీతి శాస్త్రం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ అధ్యక్షతన ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన హుజురాబాద్ బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు ఎం. సదయ్య మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగాన్ని చదవాలని, రాజ్యంగాపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించాలనీ, దేశ గౌరవాన్ని పెంపొందించాలని సూచించారు రాజ్యాంగ ఏర్పాటుకు అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంతో రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ ఎం. మాధవి, డా కె.రాజేంద్రం, డా కె. గణేష్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా రవి, ఎల్.రవిందర్, పి శ్రీనివాస్ రెడ్డి, ఉమాకిరణ్, కిరణ్ కుమార్, మమత, రమేష్, రవి ప్రకాశ్, సుష్మ, ప్రశాంత్, అను రాజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తక్షణమేమాదిగలకు హెూం మంత్రిపదవిఇవ్వాలి

ముదిగొండ వెంకటేశ్వర్లుఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు
ప్రజా గొంతుక న్యూస్ :ప్రతినిధి హాలియా: నవంబర్: 26



హాలియా పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మాదిగలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా ఏ ప్రభుత్వాలు చేయని మోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తుంది. రాష్ట్రం లో మాదిగల జనాభా లెక్కల ప్రకారం తక్షణమే మాదిగలకు హెూం మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ. అదేవిధంగా ఆగస్టు 01 వ తేదీన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును ప్రతి రాష్ట్రం అమలు చేయాలని అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 లోపు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని , ఈ విద్యా సంవత్సరంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి ప్రతి మాదిగ బిడ్డకు న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని కమిషన్ తో కాలయాపన చేయకుండా మాదిగలను మోసం చేయాలని చూస్తే వచ్చే స్థానిక , పంచాయతీ , మున్సిపల్ , ఎన్నికలలో రాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల నాయకులు ఆదిమల్ల శ్రీనివాస్ , ముదిగొండ శివ కుమార్ , పట్నం విజయ , తెలకపల్లి శివ , కొండ మహేందర్ , తక్కెలపల్లి నిత్య , కొండల్ రాకేష్ జస్వంత్ కుమార్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన కి జిల్లా నుండి భారీగా సంఖ్యలో మాలలు

మాలల మహాగర్జన పోస్టర్ల ఆవిష్కరణ మాలల జె ఏ సి కన్వీనర్ తోగారు సుధాకర్
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, జిల్లా




నవంబర్ 26, మంగళవారం మాలల సింహగర్జన మహాసభకి మంచిర్యాల జిల్లా నుండి ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో మాలలను తరలించే ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్లు మాలల జె ఏ సి కన్వీనర్ తోగరు సుధాకర్ అన్నారు. జిల్లాలో జె ఏ సి నాయకులు అందరూ కూడా నిర్విరామంగా కృషి చేస్తున్నారని తెలిపారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లతో పాటు, అన్ని గ్రామ పంచాయతిలలోని ప్రతి వార్డు నుండి మాలలు అందరూ స్వచ్ఛందంగా ముందుకు రావటం ఎంతో అభినందనియం అని అన్నారు.ప్రతి గ్రామంలో మాలలందరిని ఐక్యం చేస్తున్న నాయకులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర జనాభాలో 30% ఉన్న మాలలను తక్కువ ఉన్నారన్న తప్పుడు ప్రసారాన్ని తిప్పికొట్టాలన్నారు.మాలలందరు ఐక్యంగా ముందుకు రావటం అభినందనీయం అని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా మాలలందరు ముందురావలన్నారు. ప్రతి ఒక్కరు మహాగర్జన తన భాద్యతే అని విశేష కృషి చేస్తున్న నా మాల కుటుంబ సభ్యులందరికి ప్రత్యేక జై భీమ్ లు తెలిపారు.

# ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో రాజ్యాంగ దినోత్సవ సంబరాలు.

ప్రజా గొంతుక న్యూస్
మంచిర్యాల జిల్లా



మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సంబరాలు నిర్వహించినారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దాగం శ్రీకాంత్ సామజికవేత్త రంగు.రాజేశం,జాలంపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల హక్కులు నిలబడాలంటే రాజ్యాంగం దృఢంగా నిలబడాలని సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం పిలుపునిచ్చారు. మంగళవారం రోజున మంచిర్యాలలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ సంబరాలు నిర్వహించారు. 1949లో ఇదే రోజున అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మన రాజ్యాంగ సభ ఆమోదించిందని ఆయన తెలిపారు తెలిపారు. రాజ్యాంగం లేని రోజుల్లో ఆతిపత్య వర్గాల జులుం నడిచిందని, బలహీన వర్గాలకు హక్కులు లేకుండా పోయాయని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని బలహీనపరచాలని స్వార్థపరశక్తులు నేటికీ కుట్రలు పన్నుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కుట్రలను అడ్డుకునే దిశలో దేశ ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. సెక్యులరిజం, సామ్యవాదం రాజ్యాంగంలో విడదీయరాని అంశాలని సుప్రీంకోర్టు సైతం తాజా తీర్పులో పేర్కొన్నదని ఆయన తెలిపారు. సర్వమత సమానత్వాన్ని, సామ్యవాద భావనలను వ్యతిరేకిస్తున్న దుష్టశక్తులకు వ్యతిరేకంగా పోరాడడమే నేటి కాలపు దేశభక్తియుత కర్తవ్యమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్,గర్ల్స్ కో–కన్వీనర్ ఆకాంక్ష,నస్పూర్ మండల ఉపాఅధ్యక్షులు ఈ. వెంకటేష్,బెల్లంపల్లి పట్టణ నాయకులు రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



మండలంలోని చామలోని భావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరేందర్ రెడ్డి ప్రమాదవశాత్తు కాలు విరగడంతో సమాచారం తెలుసుకున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు పార్టీ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు ఎమ్మెల్యే జైవీర్ వెంట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి ఉన్నారు

## జ్యూలిస్ట్ అవార్డుకు ఎంపికైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్,మాజీ సర్పంచ్ వి.ఛత్రు నాయక్


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఉమ్మడి అమ్రాబాద్ మండలంలోని వట్టవర్లపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ వి.ఛత్రు నాయక్ కి రాష్ట్రస్థాయి జ్యూలిస్ట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డు 2024 వ సంవత్సరంలో రాష్ట్ర ఇంటెలెకువల్ ఫోరం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత లీగల్ సేవల ద్వారా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సేవలో ఉత్తమ కృషి చేసిన వారిలో వట్టవర్లపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ వి.ఛత్రు నాయక్ చోటు దక్కించుకున్నారు.మంగళవారం హైద్రాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో భారత రాజ్యాంగ దినం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్య మండలి చైర్మన్ వి.బాలకృష్ణ రెడ్డి, హైకోర్టు పూర్వం జస్టిస్ పి.ఎన్ నారాయణ,జస్టిస్ చంద్రయ్య తో పాటు హైకోర్టు న్యాయవాది డియల్ పాండు, రాజ్ నారాయణ్ ముదిరాజ్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం జరిగింది.

## భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి - హాలియా మున్సిపాలిటీ చైర్ పర్సన్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: హాలియా :నవంబర్: 26




నేడు భారత రాజ్యాంగ దినోత్సవంస్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక,"ఆర్థిక రాజకీయ న్యాయం అందించేప్రజాస్వామిక, గణతంత్ర రాజ్యంగంగా ఎంతో ప్రసిద్ధిపొందిన రాజ్యాంగం మనది. ప్రజలందరికీ"భారత రాజ్యాంగ దినోత్సవ"శు భాకాంక్షలు

## భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

బానోత్ జ్యోతి నాయక్ తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చ ఉమెన్స్ వింగ్ కన్వీనర్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్: నవంబర్ :26



ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూరూపొందించబడిన మన భారత రాజ్యాంగం1949, నవంబర్ 26న ఆమోదించబడినసందర్భంగా దేశ ప్రజలందరికీరాజ్యాంగ దినోత్సవశుభాకాంక్షలు.బానోత్ జ్యోతి నాయక్ తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చ ఉమెన్స్ వింగ్ కన్వీనర్

## ప్రజా విజయోత్సవాల కార్యక్రమం లో ఎమ్మెల్యే జారే

ప్రజా గొంతుక నవంబర్ 26 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి మండలం కేంద్రంలో రామచంద్రాపురం పంచాయతీలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రజా విజయోత్సవాల సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.స్త్రీ నిధి ద్వారా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం మంజూరు చేసిన యూనిట్లను ప్రారంభించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదకొండు నెలల కాలంలో ములకలపల్లి మండలంలో చేసినటువంటి అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాల వివరాలపై విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి


ప్రజా గొంతుక న్యుస్/ చౌటుప్పల్



రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండలం, వింజమూరు (ధైర్యపురి తండా) లో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆహ్వానం మేరకు నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## భువనగిరిలో సన్నాహక సమావేశం

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



ఈ నెల 29 న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమం సందర్భంగా మంగళవారం రోజు న భువనగిరిలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక న్యూస్ (పాపన్నపేట):

పాపన్నపేట మండలం, ఏడుపాయల్లో,



కార్తీక మాసం ఏకాదశి పురస్కరించుకొని వనదుర్గా మాత ఆలయంలో శివ కేశవుల తిలకాధారణ ఆకారంలో దీపాలంకరణ విశేషంగా నిర్వహించడం జరిగింది.

## శ్రీ చైతన్య భారతి హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మండలం పైడి మడుగు గ్రామంలో శ్రీ చైతన్య భారతి హై స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మ్యకల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ వల్లనే ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛ గా జీవించగలుగుతున్నారని అన్నారు.ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని చదివి,ఆచరించాలని,75 వ సంవత్సరాలుగా భారతదేశ పౌరులకు సమాన హక్కులు కల్పించినటువంటి ఘనత రాజ్యాంగం రచించినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కే దక్కుతుందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసినటువంటి సేవలను గుర్తు చేసుకుంటూ,తన గొప్పదనాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ దొమ్మాటి తిరుపతి గౌడ్,మరి పెల్లి భాస్కర్,దార నాగరాజ్,కంటె లక్ష్మణ్, మ్యాకల జగన్ ,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రౌడీ మేళ కార్యక్రమం నిర్వహించిన పోలీసులు...




ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

జగిత్యాల జిల్లా కోరుట్ల,మెట్ పల్లి పట్టణం పోలీస్ స్టేషన్ ఆవరణలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్ పల్లి డిఎస్పి రాములు ఆధ్వర్యంలో " రౌడీ మేళ " కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి రాములు మాట్లాడుతూ..సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు అందరికీ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేయకూడదని, చట్ట విరుద్ధ పనులు చేయకూడదని సత్ప్రవర్తన కలిగి ఉండాలని తెలిపారు.అదేవిధంగా వారి యొక్క ప్రస్తుత వివరాలను సేకరించి వారిపై నిఘా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు డిఎస్పి సూచించారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే తెల్లం



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మంగళవారం శంకుస్థాపనలు చేశారు. లక్ష్మీనగరం గ్రామం నుండి వయా మండల పరిషత్ కార్యాలయం, అచ్యుతాపురం గ్రామం మీదుగా గంగోలు వరకు సుమారు 28 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, దుమ్ముగూడెం గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద 16 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. అదేవిధంగా దుమ్ముగూడెం గ్రామంలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పంచాయతీ రాజ్ అధికారులు,సంబధిత సిబ్బంది దుమ్ముగూడెం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య, పోలీస్ సిబ్బంది,మాజీ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 26

హన్మకొండ జిల్లా శాయంపేట మండలంల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పత్తిపాక గ్రామ అంబేద్కర్ యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి దేశ ప్రజల కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని తయారు చేయడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ గొప్ప దార్శనికుడు అని కొనియాడారు ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు దేశ ప్రజల హక్కుల కోసం ఒక చట్టబద్ధత కలిగి ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అంకేశ్వర ఐలయ్య,మొగ్గం సుమన్, నాలిక ప్రతాప్,శ్రీకాంత్, ప్రసాద్,రవీందర్,విజయ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం



ప్రజా గొంతుక న్యుస్ / చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 11,వ వార్డులో మార్కండేయ గుడి ఆవరణలో మున్సిపల్ చైర్మన్ గౌరవ వెన్ రెడ్డి రాజుసీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి వెంటనే పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోశిక ప్రభాకర్, 11 వ వార్డు అధ్యక్షుడు గోశిక వినయ్ కుమార్, దేవస్థానం కమిటీ అధ్యక్షులు గోశిక నర్సింహా, కార్యదర్శి గోశిక భావనరుషి, గోశిక రవి, గంజి దేవదాస్, గోశిక నర్సింహా, కర్నాటి శ్రీశైలం,గోశిక భాస్కర్, గోలి శ్రీనివాస్, బత్తుల సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబ సేవాలాల్ మహారాజ్ తృతీయ వార్షికోత్సవానికి ముఖ్య అతిగా విచ్చేసిన మెదక్ ఎమ్మెల్యేమైనంపల్లి రోహిత్.



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి) మెదక్ రూరల్ :

మెదక్ మండలంలోని పాతూర్ గ్రామంలోని చీపురుదిబ్బ తాండాలో శ్రీశ్రీశ్రీ జగదాంబ, సేవాలాల్ మహారాజ్ దేవాలయ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రజలకు అభివాదం తెలుపుతున్న దృశ్యం.

## ఘనంగా పుట్టినరోజు జరుపుకొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా పవన్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వరంగల్ నగరంలోని 41వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ బిల్లా పవన్ జన్మదిన వేడుకలు హనుమకొండ ఘనంగా జరిగాయి. అనంతరం జన్మదినం సందర్భంగా మంత్రివర్యులు కొండ సురేఖ మురళి దంపతులను కలిసి వారికి స్వీట్స్ తినిపించినారు. మిత్రులు శాలువాతో సత్కరించి బొకేలతో శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు 41వ డివిజన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో సంవిధాన్ దివాస్

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



లక్ష్మీనగరం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ విజేందర్ సింగ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ నీరజ్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్యాంగం వలన ప్రజలకు కలిగే ఉపయోగాలు, హక్కుల గురించి విద్యార్థులకు సవివరంగా వివరించారు. అదేవిధంగా హిందీ ఉపాధ్యాయుడు టీ నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క ఔన్నత్యాన్ని, అన్ని వర్గాల వారికి రాజ్యాంగం ఏ విధంగా సహాయకారినిగా మారిందో, తద్వారా బడుగు బలహీన వర్గాలు ఏ విధంగా అభివృద్ధి మార్గాలని నడుస్తున్నాయో విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులచే సంవిధాన్ ప్రతిజ్ఞ చేయించారు.

## మెదక్ జిల్లా కు 5 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి):ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం క్రింద మెదక్ జిల్లాకు 5 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు అయినట్టు మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ పేర్కోన్నారు. మంగళవారం మెదక్ నియోజక వర్గంలోని పలు మండలాల్లో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గోన్న ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడారు. మెదక్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాల్లో నూతనంగా టాయిలెట్స్ నిర్మాణం చేపట్టేందుకు 12 లక్షల రూపాయలు, అదే విధంగా జిల్లాలో సిసి రోడ్ల నిర్మాణం కు 3 కోట్ల 60 లక్షల రూపాయలు, గ్రామపంచాయితీ బిల్డింగ్ ల నిర్మాణం కొరకు 1 కోటి 20 లక్షలతో పాటు అంగన్ వాడీల బిల్డింగ్ ల నిర్మాణం కొరకు 48 లక్షల రూపాయలు మంజూరు అయినట్టు ఆయన తెలిపారు. అంతే కాకుండా మెదక్ జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కోన్నారు,ప్రజావిజయోత్సవాల్లో పాల్గోన్న ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్మంగళవారం మెదక్ నియోజక వర్గంలోని పాపన్నపేట మండలంలో ప్రజావిజయోత్సవాల్లో భాగంగా ఎల్లాపూర్ గ్రామంలో సిఆర్ఆర్ పథకం ద్వారా మంజూరు అయిన రోడ్డు పనులకు ఆయన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శంఖుస్థాపన చేశారు. అదే విధంగా హావేళిఘణాపురం మండల కేంద్రంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం క్రింద సిసి రోడ్డు పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, పాపన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లింగంపేట నరేందర్ గౌడ్, మూసేటి కిష్టయ్య, దోసని సంగమేశ్వర్, పాపన్నపేట మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌస్, నర్సింలు, భరత్, శ్రీధర్, హావేలిఘణపురం మండల నాయకులు లక్కరు శ్రీనివాస్, బాలకిషన్, పరుశురాం, అక్బర్, శ్రీకాంత్, రాంచందర్, పద్మారావు, పోశెట్టి, రాము, యాదగిరి, మెదక్ మండల నాయకులు శ్రీనివాస్ చౌదరి, పేరూర్ శంకర్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# సి.సి రోడ్లు నిర్మాణం కోసం శంఖుస్థాపనచేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్ /ఎలిగేడు



విజయోత్సవాలలో భాగంగా సుల్తాన్ పూర్ గ్రామంలో 4.05 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామం నుండి శివపల్లి గ్రామం వరకు సి.ఆర్.ఆర్ నిధులతో బి.టి రోడ్డు నూతన నిర్మాణానికి 3,95,00,000 /-(మూడు కోట్ల తొంభై అయిదు లక్షల) రూపాయలతో, సుల్తాన్ పూర్ గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో రూపాయలు ?10,00,000/- (పది లక్షలు రూపాయల) నిధులతో అంతర్గత సి.సి రోడ్లు నిర్మాణం కోసం మంగళవారం రోజున స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతరం ఎమ్మెల్యే ను గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో ,ఎమ్మార్వో, ఈఈ,డిఈ లు, కాంగ్రెస్ నాయకులు సమా రాజేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు, అర్షనపల్లి వెంకటేశ్వర్ రావు, దుగ్యాల సంతోష్ రావు,కొండ తిరుపతి, వెంకటేశ్వర్ రావు, రామచందర్ రావు,మాజీ ఎంపీటీసీ లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు ఘనంగా సన్మానం

### మండల పంచాయతీ ప్రత్యేకాధికారి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్మికులకు మండల పంచాయతీ ప్రత్యేకాధికారి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడి. సంవత్సర విజయోత్సవం సందర్భంగా కుల్కచర్ల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్, గ్రామ పెద్దల చేతుల మీదగా గ్రామ పంచాయతీ కార్మిక.సిబ్బందిని పూలమాల శాలువతో సల్మానం చేయడం జరిగింది.డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గుర్తు చేసుకుంటూ రాజ్యాంగ ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ 1949 సం "నవంబరు 26వ తేదిన భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ప్రవేశ పెట్టి దాదాపు 75 సంవత్సరాలు అయితే భారత రాజ్యాంగం మాత్రం 1950 జనవరి 26 అమలు అయిందని అన్నారు.అయితే నవంబరు 26ను భారత రాజ్యాంగ దినోత్సవంగాను జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగాను మనం జరుపుకుంటున్నాము. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయాలను,సమానత్వం,స్వేచ్ఛ సౌభ్రాతృత్వం,లౌకిక రాజ్యం రాజ్యానికి మతం కులం జాతి లేదని తెలిపారు.అందుకే భారత దేశపౌరులమైన మనం, మన పాలకులు రాజ్యాంగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి రాజ్యాంగ విలువలను ప్రచారం చేసినపుడే సమాజంలో హింసాత్మక దాడులు, మత విద్వేషాలు తొలగిపోవాలని అన్నారు.మన పిల్లలు విజ్ఞానవంతులుగా ప్రతి రంగంలోనూ పోటి పడి మన హక్కులను సొంతం చేసుకున్నప్పుడే నిజమైన రాజ్యాంగం అమలులోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాములు,వెంకట్రాములు,బి ఎస్.ఆంజనేయులు,అంజిలయ్య గౌడ్,జాలిల్,వెంకటయ్య గౌడ్,చెంద్రలింగం, మహిపాల్,రాఘవేందర్,జానకి రామ్,బచ్చిరెడ్డి, ఎల్లయ్య,వెంకటయ్య, రాంచెంద్రయ్య, వెంకటయ్య,కృష్ణ,గోపాల్,గోపాల్, రాములు,వెంకటయ్య, భీమయ్య,రాంచెంద్రయ్య, ఆంజనేయులు,బాబు, విష్ణు,వినోద్,శ్రీనివాస్, కృష్ణ,బాను,రాహుల్, మురళి,బబ్లు,రమేష్,పాల్గొన్నారు.

# సబ్బితం శ్రీ సీతారాంజనేయ స్వామి ఆలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### రాష్ట్ర మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే విజయరమణ రావు







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో శ్రీ సీతారాంజనేయ స్వామి దేవాలయంలో రాష్ట్ర దేవాదాయ – పర్యావరణ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ. ఎమ్మెల్యే విజయ రమణారావు , జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ అభివృద్ధి కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సి.జి.యఫ్ ద్వారా రూ.50,00,000/- లక్షల రూపాయల నిధులతో దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ముందుగా మంత్రి కొండా సురేఖ కి రాఘవపూర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికి అనంతరం రాఘవపూర్ నుండి సబ్బితం గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుసీతా రామాంజనేయ స్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రి కి మరియు ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.తదుపరి ఆలయ అర్చకులు మంత్రి ని ఎమ్మెల్యే ని వెందమంత్రాల సాక్షిగా ఆశీర్వాదహించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు మరియు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, పలు గ్రామాల మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోన కొల్లూరు కు రోడ్డు తీసుకొస్తా...

### సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకన్న



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా,బచ్చన్నపేట మండలం లోని బొనకొల్లూరు గ్రామంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకన్న 5 లక్షల సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి బీటీ రోడ్లు లేవు మట్టి రోడ్లు మాత్రమే ఉన్నాయి నేను అధికారులకి కూడా చెప్పాను.పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో పెద్ద రోడ్లు వచ్చినట్లయితే ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇక్కడే ఇవ్వాలని కోరాను, నాకు అవకాశం ఉన్న మేరకు గ్రామానికి రోడ్డు కనెక్టివిటీ వచ్చేందుకు ప్రయత్నంచేస్తానని గ్రామస్తులందరికీ తెలియజేస్తున్నాను అని అన్నారుఈ కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చేర్యాల నల్ల నాగుల శ్వేతా వెంకన్న , ఇర్రి రమణారెడ్డి,బోడిగం చంద్రారెడ్డి,గంగం సతీష్ రెడ్డి, కృష్ణంరాజు, కల్లూరి అనిల్ రెడ్డి, కొండి వెంకటరెడ్డి, షబ్బీర్, వేణు, మీసాఆయిలయ్య , శ్రీను,హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ విజయాలను చాటి చెప్పేందుకే విజయోత్సవాల నిర్వహణ...

## రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు

## ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ గ్యారెంటీ పథకాల అమలు

## 120 కోట్లతో మంథని -మంచిర్యాలను కలుపుతూ గోదావరి పై బ్రిడ్జ్ నిర్మాణం






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను చాటి చెప్పే దిశగా విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామనిరాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ప్రజా పాలన విజయోత్సవ ప్రారంభానికి ముందు ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూలను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గత సంవత్సరం డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48 గంటల లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలో మహిళలు రూపాయ ఖర్చు పెట్టకుండా బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నందుకు విజయోత్సవాలు జరుపుతున్నామని మంత్రి తెలిపారు.పేదలకు ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల కే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రులో ఉచిత వైద్యం వంటి పథకాలను అమలు చేస్తున్నందుకు విజయోత్సవాలు జరుపుతున్నామని మంత్రి తెలిపారు.గత పది సంవత్సరాలలో ఉద్యోగాలు లేక చాలా కష్టాలు పడ్డ నిరుద్యోగ యువతకు 10 నెలల కాలంలో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినందుకు విజయోత్సవాలు ఘనంగా చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ విద్యార్థులు ఒకే చోట చదువుకునే విధంగా అడవి సోమనపల్లి ప్రాంతంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు చేపట్టామని మంత్రి గుర్తు చేశారు.రెండు లక్షల వరకు రుణాలు ఉన్న 22 లక్షల రైతులకు 18 వేల కోట్ల రుణ మాఫీ పూర్తి చేశామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని, మన పెద్దపల్లి జిల్లాలో బోనస్ కింద ఇప్పటివరకు 20 కోట్ల పైగా నిధులు రైతుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. గతంలో తరుగు పేరిట రైతులు పడిన బాధను శాశ్వతంగా పరిష్కరిస్తూ మద్దతు ధరపై ఎటువంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 17,000 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి 236 కోట్ల నిధులు వారి ఖాతాలలో జమ చేశామని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా గుట్ట లకు, రోడ్లకు కాకుండా అసలైన రైతులకు, కౌలు రైతులకు లబ్ధి చేకూర్చేలా త్వరలో రైతు భరోసా పథకం అమలు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంథని లో స్పష్టమైన మార్పు కనిపించే విధంగా రాబోయే నాలుగు సంవత్సరాలు పని చేస్తానని అన్నారు. వాణిజ్య వ్యాపారాలు విస్తరించే విధంగా మంథని మంచిర్యాల ను కలుపుతూ గోదావరి నది పై బ్రిడ్జి నిర్మాణానికి 120 కోట్లు మంజూరు చేసామని త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. మంథని పట్టణానికి బైపాస్ రోడ్డు, 13 వార్డులలో సిమెంట్ రోడ్డులు డ్రైనేజీ మొదట ఒక సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.మంథని పట్టణంలో 40 మంది యువకులకు ఉపాధి కల్పిస్తూ చిన్న సాఫ్ట్వేర్ కంపెనీ ప్రారంభించామని, భవిష్యత్తులో మరిన్ని కంపెనీలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. రామగిరి క్షేత్రాన్ని 5 కోట్లతో అభివృద్ధి చేస్తామని, మంథని పట్టణం సమీపంలో గల గోదావరి నది పుష్కరాలు నిర్వహణకు రెండు కోట్లతో అభివృద్ధి జరుపు తున్నామని అన్నారు.మంథని పట్టణ సమీపంలో 150 మంది మహిళ సంఘాలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతూ చిన్న ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని, దీనికి అరమైన స్థలాలను ఎంపిక చేయాల్సిందిగా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. బహుళ జాతి కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలు మన యువతకు అందించే దిశగా నైపుణ్య కేంద్రాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని, వీటి ద్వారా యువకులకు మంచి శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. నీడ లేని నిరుపేదలకు ఇళ్ల అందించే ఇందిరమ్మ పథకం ప్రారంభమవుతుందని, మొదటి విడతలో భూమి ఉండి, ఇండ్లు లేని వారిని ఎంపిక చేసి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు. భవిష్యత్తులో అనువైన భూమిని ఎంపిక చేసి పేదలకు ఇండ్లు నేర్పిస్తామని మంత్రి తెలిపారు. మంథని పట్టణంలో అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలను నరేగా ద్వారా నిర్మాణం చేస్తామని అన్నారు. అనంతరం అంతడుపుల నాగరాజు సారధ్యంలోని కళా బృందం ప్రదర్శించిన కార్యక్రమాలు వీక్షకులను ఆకర్షించాయి ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, వైస్ చైర్మన్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారుల ఆశయాలను నెరవేర్చాలని మంత్రికి విన్నపం...

### అధ్యక్షులు గుండేటీ ఐలయ్య యాదవ్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి విచ్చేసిన మంత్రి కొండా సురేఖను ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటీ ఐలయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు పరచడంలో సహకరించాలని కోరారు ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రతీ నెల పింఛను, ఇంటి స్థలం, తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విజ్జన్న , నూనె రాజేశం , సందీప్ తదితరులు ఉన్నారు.



## 7 కోట్లతో ఖానాపూర్ నుంచి ఎల్ మడుగు డబల్ రోడ్డు నిర్మాణం ...

### రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు

### 20 లక్షలతో నాగారంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :మంథని మండలంలో గాక ఖానాపూర్ నుంచి ఎల్ మడుగు వరకు డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు తసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు మంథని లో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన మూలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేశామని అన్నారు. మంథని పట్టణానికి త్వరలోనే బైపాస్ రోడ్డు ఏర్పాటు చేస్తామని అన్నారు.7 కోట్లతో ఖానాపూర్ నుంచి ఎల్ మడుగు డబల్ రోడ్డు నిర్మాణం పనులు నిర్ణీత సమయంలో జరిగేలా అధికారుల చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం మంథని మండలంలోని నాగారం గ్రామంలో 20 లక్షల రూపాయలతో చేపట్టిన హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మడకలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని మడక గ్రామపంచాయతీ ఆవరణలో రాజ్యాంగ దినోత్సవాన్ని పంచాయితీ కార్యదర్శి అజ్మీరా జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగ పీఠిక ను చదివి వినిపించడం జరిగింది. గ్రామంలో విశిష్ట సేవలు అందించిన పంచాయితీ సిబ్బందిని సత్కరించారు. ఉపాధి హామీ ఉత్తమకూలిగా ఎలకపల్లి రాజయ్య , ఉత్తమ మొక్కల సంరక్షకుడిగా దుర్గం లక్ష్మయ్య , ఉత్తమ గ్రామ పంచాయతీ సిబ్బంది గా ఉల్లెంగుల పవన్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రాపోలు హనుమంతరావు ,ఆవుల ముత్తయ్య ,మండల ఎంపీఓ షబ్బీర్ , ఉపాధి హామీ ఈసీ శ్వేత , టెక్నికల్ అసిస్టెంట్ జనార్ధన్ , ఫీల్డ్ అసిస్టెంట్ ఆవాల ప్రసాద్, మాజీ ఆదర్శ రైతు నోముల మాధవరెడ్డి , మాజీ వార్డు సభ్యులు గోషిక రాజేశం గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ

### చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్...



ప్రజా గొంతుక / తొర్రూర్ నవంబర్ 26... జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ గారి ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను అందరికీ కనిపించే విదం గా ప్రదర్శించాలని, పనిచెయు సిబ్బంది యొక్క వివరాలను మరియు వారి యొక్క అర్హత సర్టిఫికెట్స్ ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మర్చినట్టు ఐతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన అన్నారు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ననుసరించి నడిపిస్తున్న సర్టిఫికెట్ గడువు తీరినా రెన్యూవల్ చేయించని విజయలక్ష్మి క్లినిక్ అండ్ దయాగ్నాస్టిక్స్ సెంటర్ కు నోటిస్ లు జారీచేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి, కొప్పు ప్రసాద్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.